నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 9-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:103 పేజీలు 6 వెల: రూ.1/-

తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం నేత అక్బరుద్దీన్

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ఆరు సార్లు శాసనసభకు ఎంపికైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌ను నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో శనివారం ఆయన ప్రమాణస్వీకారం చేయించనున్నారు. రేపటి (శనివారం) నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగో రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే వరకు అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు.సీనియారిటీ ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాల్సి ఉంది. ఆయన 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఇవాళ ఆయన కాలు జారిపడటంతో గాయాలయ్యాయి. దాంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు 8 వారాల పాటు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉండగా, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దాంతో రేవంత్ సర్కారు అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గుచూపింది. ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించారు.

కన్నీళ్లు తుడుస్తూ.. సేవకుడిగా సాయం..

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రజాభవన్‌లో మొదటి రోజు ప్రజాదర్బార్ విజయవంతంగా ముగిసింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు ప్రజాభవన్‌కు వచ్చి తమ సమస్యలను ప్రజాదర్బార్‌లో చెప్పుకున్నారు. ప్రజల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా అర్జీలు తీసుకున్నారు. విజయవంతంగా మొదటి రోజు ప్రజాదర్బార్‌ను ముగించారు. ప్రతీ శుక్రవారం ప్రజాదర్బార్ ఉంటుందని సీఎం రేవంత్ తెలిపారు. తొలిరోజు ప్రజాదర్బార్ విశేషాలను సీఎం రేవంత్ ట్వీట్టర్ వేదికగా పంచుకున్నారు. "జనం కష్టాలు వింటూ? కన్నీళ్లు తుడుస్తూ.. తొలి ప్రజా దర్బార్ సాగింది. జనం నుండి ఎదిగి? ఆ జనం గుండె చప్పుడు విని? వాళ్ల సేవకుడిగా సాయం చేసే అవకాశం రావడానికి మించి తృప్తి ఏముంటుంది!" అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు.

ఆరు గ్యారంటీల అమలుపై స్పీడ్ పెంచిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): ఆరు గ్యారంటీల అమలుపై రేవంత్ ప్రభుత్వం (స్పీడ్ పెంచింది. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. 6 గ్యారంటీల అమలుపై నిన్న క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

రేపు అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం విదితమే. అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. తొలిరోజే రేవంత్‌రెడ్డి సర్కార్ తన మార్కు పాలన చూపించారు. రెండో రోజు కూడా పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నిమిషాల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రెండు పథకాలు అమలుకు శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రెండోది రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ అమలుకు రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించింది. ఇందులో భాగంగానే శనివారం సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

నాకు ఆహ్వానం లేదు.. ముఖ్యమంత్రి పిలిస్తే ఎందుకు వెళ్లను..?: ప్రభాకర్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 8:తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే తన పదవికి రాజీనామా చేసిన ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు ఈ సమీక్షకు హాజరు కాలేదు.

ప్రభాకర్‌రావు రాజీనామాను ఆమోదించవద్దని, సమీక్షకు ఆయన హాజరయ్యేలా చూడాలని గురువారం విద్యుత్ శాఖ కార్యదర్శిని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభాకర్‌రావు సమీక్షకు రాకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ క్రమంలో విద్యుత్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షకు హాజరుకాకపోవడంపై తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు స్పందించారు. సీఎం సమీక్ష గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని, తనను సమీక్షకు ఎవరూ పిలువలేదని చెప్పారు. ముఖ్యమంత్రి సమీక్షకు పిలిస్తే తాను ఎందుకు వెళ్లనని ఆయన ప్రశ్నించారు. దాంతో ప్రభాకర్‌రావును సమీక్షకు పిలువాలని సీఎం ఆదేశించినా విద్యుత్ శాఖ కార్యదర్శి ఎందుకు పిలువలేదనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

కాగా, విద్యుత్ శాఖలో డిస్కంలకు ఇప్పటివరకు రూ.85 వేల కోట్ల అప్పులు ఉన్నాయని సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. దాంతో విద్యుత్ శాఖలో అసలు ఏం జరుగుతోంది అనే కోణంలో సీఎం అధికారులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వారికి ఉచితంగా కరెంటు ఇస్తామనే హామీ కూడా ఉన్నది. ఈ హామీ అమలు చేసేందుకే విద్యుత్ శాఖ వ్యవహారాలపై పూర్తి అవగాహన కోసం సీఎం సమీక్ష జరుపుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీపై సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీ ఆదాయ, వ్యయాలపై ఆ సమీక్షలో ఆరా తీశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీపై సమీక్షలో ఆర్టీసీ అధికారులకు సీఎం పలు సూచనలు చేసినట్లు తెలిసింది. రేపటి నుంచే మహిళల ఉచిత ప్రయాణం హామీ అమలు కానుంది.

దీనికి సంబంధించి రవాణాశాఖ త్వరలో పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీపై రోజుకు రూ.4 కోట్ల దాకా భారం పడనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

ఏపిలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల

అమరావతి డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎన్నికల ముందు నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం వల విసిరింది. నాలుగున్నర ఏళ్ల పాటు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇప్పుడు హడావుడిగా గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 81 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులు అయిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జనవరి 1 నుంచి 21 అర్ధరాత్రి వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో వెల్లడించింది. నోటిఫికేషన్ కోసం కమిషన్ వెబ్‌సైట్‌లో చూడాలని స్పష్టం చేసింది. మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరగనుంది. గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్-9, డీఎస్పీ-26 పోస్టులు ఉన్నాయి.

నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

-పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు

- త్వరలోనే మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు

-మొదటి వారం రోజుల పాటు ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండానే ప్రయాణం

-అంతర్ రాష్ట్ర బస్సుల్లో తెలంగాణ పరిధి వరకు ఉచితం

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహాలక్ష్మి పథకం కింద రేపట్నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో శనివారం మధ్యాహ్నం నుంచి ఉచితంగా ప్రయాణించొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రాష్ట్ర పరిధిలో తిరిగే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారు. సిటీలో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. ఇక మహిళలకు సంబంధించిన ఛార్జి మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. త్వరలోనే మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్ కార్డులను అందించనుంది ప్రభుత్వం. మొదటి వారం రోజుల పాటు ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండానే మహిళలకు ప్రయాణించే వెసులుబాటు కల్పించారు. అంతర్ రాష్ట్ర బస్సుల్లో తెలంగాణ పరిధి వరకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

ఎంపి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా

హైదరాబాద్, డిసెంబర్ 8: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అయన కొడంగల్ నుంచి ఎమ్మెల్యే ఎన్నికై సిఎంగా బాధ్యతలు స్వీకరించారు..

ఈ నేపథ్యంలో నేడు ఢిల్లీకి వెళ్లిన ఆయన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తన రాజీనామా లేఖను సమర్పించారు.. స్పీకర్ కు రాజీనామా ఇచ్చిన సమయంలో రేవంత్ రెడ్డి వెంట తెలంగాణ కాంగ్రెస్ మాజీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ కూడా ఉన్నారు.. ఇది ఇలా ఉంటే మంత్రుల శాఖల కేటాయింపు, మిగిలిన ఆరు మంత్రి వర్గ స్థానాల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానంతో నేడు చర్చించనున్నారు..

నవజాత శిశువులకు నాణ్యమైన వైద్యం.. శిశు మరణాలు కట్టడిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అమరావతి, డిసెంబర్ 8:నవజాత శిశువులకు ప్రైవేటులో వైద్య ఖర్చులు లక్షల్లో ఉంటాయి. రెండు రోజులు ఎన్ఐసీయూ (న్యూ బోర్న్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచితే లక్ష రూపాయలు అదే వారం అయితే రూ.3 నుంచి రూ.5 లక్షలు ఖర్చవుతోంది. నెలలు నిండకుండా పుట్టిన బిడ్డల వైద్య కోసం రూ.10 లక్షల పైనే ఖర్చు చేసిన తల్లిండ్రులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఇంతటి ఖరీదైన వైద్యాన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నారు. కార్పొరేట్‌కు మించిన సౌకర్యాలతో స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ అందుబాటులోకి తెచ్చారు.

బిడ్డ పుట్టిన తరువాత ఊపిరి తిత్తులు పూర్తిస్థాయిలో రూపుదిద్దుకొనేందుకు అవసరమైన రూ.15 విలువగల ఇన్‌జంక్షన్‌ను ఉచితంగా అందిస్తున్నారు. గర్భిణీ ఆవర నెల ఏడవ నెలలో డెలివరీ అయిన శిశువులను కాపాడుకొనేందుకు లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. సుమారు 5 లక్షలు ఖరీదైన వైద్యాన్ని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవం అయి సమస్య ఎదురైన వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి ఉచిత వైద్యసేవలు పొందుతున్నారు.

రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్‌కు మించిన వైద్యాన్ని ఉచితంగా అందిస్తుండటం నవజాత శిశువుల పాలిట వరంలా పరిణమించింది. రాష్ట్రంలో శిశు మరణాల నివారణే లక్ష్యంగా సీఎం జగన్ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో తీసుకున్న చర్యలు ఫలించాయి.

మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి పండంటి బిడ్డకు జన్మనిచ్చి, ఆ బిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఇంటికి చేరుకునే వరకూ అడుగడుగునా ప్రభుత్వం చేయిపట్టి నడిపిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వాసుపత్రుల్లో పీడియాట్రిక్ (చిన్న పిల్లల) వైద్య విభాగాలను బలోపేతం చేస్తోంది.

వార్డుల్లో ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడంతో పాటు, పూర్తిస్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించింది.

దీంతో.. టీడీపీ ప్రభుత్వ హయాం తో పోలిస్తే స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్స్ (ఎస్ఎన్‌సీయూ)లో శిశు మరణాల రేటు ఇప్పుడు గణనీయంగా తగ్గింది. 2018-19లో ఎస్ఎన్సీయూల్లో ప్రతి వెయ్యి జననాలకు శిశు మరణాల రేటు 12.3గా ఉండగా 2019 నుంచి సీఎం జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఈ మరణాల రేటు క్రమంగా తగ్గుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య 6.6కు తగ్గింది.

నవజాత శిశు మరణాల నియంత్రణా చర్యల్లో భాగంగా ప్రభుత్వాసుపత్రుల్లో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఎసీయూ)లలో పడకలను వైద్యశాఖ 2019కు ముందు.. రాష్ట్రంలో 62 ఎస్ఎన్సీయూల్లో 585 పడకలు అందుబాటులో ఉండేవి. వీటికి అదనంగా వార్డులను ఏర్పాటుచేస్తూ 755కు ప్రభుత్వం పడకలకు పెంపొందించింది. మరోవైపు.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో శిశు సంరక్షణ కేంద్రాల బలోపేతం చేపట్టింది.

భాగంగా 11 ప్రభుత్వాస్పత్రుల్లో 20 పడకల చొప్పున, మరో 8 ఆస్పత్రుల్లో 10 పడకల ఎన్ఎసీయూ నాలుగు ఆస్పత్రుల్లో 20 పడకల చొప్పున ఎన్ఏసీయూ ఏర్పాటు చేసింది.

వీటిల్లో వైద్యసేవలు అందించడానికి 250 మంది వరకూ వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సహాయ సిబ్బంది పోస్టుల భర్తీ చేపట్టారు. సీప్యాప్, ఫొటోథెరపీ యూనిట్, రేడియంట్ వార్మర్, ఇతర అత్యాధునిక పరికరాలను సమకూర్చారు. ఈ యూనిట్లలో త్వరలో వైద్యసేవలు ప్రారంభించనున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై.. కీలక విషయాలు చెప్పిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, డిసెంబర్ 8:రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రకటించారు. రేపు అసెంబ్లీలో మధ్యాహ్నం 1:30 గంటలకు సీఎం రేవంత్ ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్థానికతకు ధ్రువీకరణకు గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాలన్నారు. బస్ భవన్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడారు.

మహాలక్ష్మి పథకం అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రేపు మధ్యాహ్నం ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ ఇస్తారు. వయసుతో సంబంధం లేకుండా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. ఈ పథకం వల్ల ప్రజా రవాణాకు మేలు జరుగుతుందని చెప్పారు. మహాలక్ష్మి పథకం అమలుతో ప్రజా రవాణా తిరిగి పుంజుకుంటుందన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ సిబ్బంది నిబంధనలు జారీ చేశామన్నారు. వారం రోజుల తర్వాత బస్సుల్లో ప్రయాణించే మహిళలు.. రాష్ట్రం, కేంద్రం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించాలన్నారు. మహిళలు బస్సు ఎక్కడైనా ఎక్కొచ్చు.. ఎక్కడైనా దిగొచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రయాణించొచ్చు అని స్పష్టం చేశారు. ఉచిత ప్రయాణాలకు ఎలాంటి పరిమితులు, షరతులు లేవు అని తెలిపారు. మహిళల టికెట్ రోజుకు రూ. 7 కోట్ల దాకా నష్టం..7292 బస్సులను ఈ స్కీంలో వాడుకోవడం జరుగుతుంది అని సజ్జనార్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో 40 శాతం మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. ఇది 55 శాతం దాకా వెళ్లే అవకాశం ఉంది. భవిష్యత్‌లో మరిన్ని సర్వీసులు పెంచే అవకాశం ఉంది. రోజు వారి ఆదాయం రూ. 14 కోట్లు ఉంది. పథకం అమలైన తర్వాత ఆదాయం 50 శాతం తగ్గిపోతోంది. అంటే రూ. 7 కోట్ల దాకా వస్తుంది. రీయింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. రాబోయే రోజుల్లో 1,050 కొత్త బస్సులు రాబోతున్నాయి. వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటున్నామని, అందులో 500 సిటీకి, 500 రూరల్ ఏరియాకు వస్తాయని సజ్జనార్ స్పష్టం చేశారు.

సైనికుల్లా పని చేశారు..హ్యాట్రిక్ విజయాన్ని అందించారు: ఎమ్మెల్యే మాగంటి

హైదరాబాద్, డిసెంబర్ 8: బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయడం వల్లే జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో విజయం సాధించానని ఎమ్మెల్యే గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, బూత్ ఏజెంట్లు, రిలీవర్లు, మహిళా నాయకురాళ్ల సమావేశంలో మాట్లాడారు.

తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించటానికి సైనికుల్లా పని చేసిన పార్టీ నాయకులను శాలువాలతో సన్మానించారు. పదేళ్లలో ఎర్రగడ్డలో జరిగిన అభివృద్ధి, క్రమశిక్షణతో కూడిన కార్యకర్తల పని తీరుతన ఘన విజయానికి తోడ్పాటు అందించాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జరిగిన అభివృద్ధిని, సంక్షేమాలను ఇంటింటికి చేరవేశారని అన్నారు.

పార్టీకి మూల స్తంభాలైన కార్యకర్తలను సత్కరించటం గర్వంగా ఉన్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులకు రుణపడి ఉంటానని వెల్లడించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషీ, తన్నుఖాన్, గంట మల్లేష్, మహ్మద్‌సర్దార్, కృష్ణకుమార్, నలీంజావిద్, అజీవ్, మహ్మద్‌అహ్మద్, ముస్తాక్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు

మహిళల కిడ్నాప్ ఆపై దారుణ హత్య - సైకో కిల్లర్ అరెస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 8:వికారాబాద్ జిల్లాలో మహిళల కిడ్నాప్ ,హత్యలతో వణికిస్తున్న సైకో కిల్లర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు? తాండూర్‌లో ఉపాధి పేరుతో మహిళలను కిడ్నాప్ చేసి వరుస హత్యలకు పాల్పడుతున్న సైకో కిల్లర్‌ను కిష్టప్ప పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాలలోకి వెళితే రెండు రోజుల క్రితం అడ్డా మీద ఉన్న ఓ మహిళను పని కల్పిస్తానని చెప్పి తీసుకెళ్లి సైకో హత్య చేశాడు. మహిళ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

సీసీ ఫుటేజీ పరిశీలించగా.. చివరగా కిష్టప్ప మహిళతో మాట్లాడి ఆమెను తీసుకువెళ్లినట్లుగా గుర్తించా రు. దీంతో కిష్టప్పను అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు బయటపడ్డట్లు పోలీసులు వెల్లడించారు.

మహిళను చంపి మూట గట్టి పడేసినట్లు సైకో కిష్టప్ప విచారణలో ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉపాధి పేరుతో ఇప్పటివరకు ఆరుగురు మహిళలను హత్య చేసినట్లు సైకో కిష్టప్ప వెల్లడించాడు. ప్రస్తుతం సైకో కిష్టప్ప తాండూర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. అతడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు..

అర్ధరాత్రి కాలు జారి కింద పడ్డ కెసిఆర్.. విరిగిన తుంటి ఎముక

-పరామర్శించిన పవన్ కళ్యాణ్, జానా రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ గురువారం అర్ధరాత్రికాలు జారి కిందపడటంతో తీవ్ర గాయమైంది. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పరామర్శించేందుకు ఎవరూ హాస్పిటల్ రావొద్దని అభిమానులకుఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని అభిమానులు ఆందోళన చెందవద్దన్నారు. కాగా, కేసీఆర్‌ను పరిశీలించిన వైద్యులు తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు.

దీంతో ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కేసీఆర్‌కు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయనున్నారు. కేసీఆర్ కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాలు పడుతుందని హరీశ్ రావు తెలిపారు.

ఈ నేపథ్యంలో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ (స్పందించారు. బీఆర్ఎస్ అధినేత సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.కాగా కేసీఆర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తన సతీమణి, తనయుడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ వెంకట్ రెడ్డితో కలిసి పరామర్శించారు.

శుక్రవారం యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

అభిమానులు ఎవరూ హాస్పిటల్‌కు రావొద్దు : ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 8: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పరామర్శించేందుకు ఎవరూ హాస్పిటల్ రావొద్దని అభిమానులకు ఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని అభిమానులు ఆందోళన చెందవద్దన్నారు. కాగా, కేసీఆర్‌ను పరిశీలించిన వైద్యులు తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు. దీంతో ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కేసీఆర్‌కు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయనున్నారు. కేసీఆర్ కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాలు పడుతుందని హరీశ్ రావు తెలిపారు.

నేడు ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 8: తెలంగాణ మూడో అసెంబ్లీ శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. సమావేశం ప్రారంభం అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరగనుంది.

నూతన సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ సభలో ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వ్యవహరించనున్నారు.

శనివారం ఉదయం 8:30 గంటలకు రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ చేత ప్రొటెం స్పీకర్‌గా గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ప్రమాణం చేయించనున్నారు.

నేటి కందం- నేటికీ అందం

దితిసంతతి- యవినీతిని
క్షితిలోపల పెంచి పెంచి చెడు నొనరింపన్
చతురతతో నద్దానిని
వ్యతిరేకించంగ వలయు ప్రాజ్ఞులు వసుధన్॥

(డిసెంబరు 9 లంచాల వ్యతిరేక దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

మలేరియా, డెంగ్యూలకు టీకాలు రానున్నాయా??

కంటికి కనిపించన కరోనా విపత్తు కల్లోలంలో విశ్వమానవాళి కొట్టుకుపోయింది, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఊపిరి పీల్చడానికి విశ్వప్రయత్నాలు చేసింది, ఇంకా కోవిడ్-19 కోరలను గుర్తుచేసుకుంటూ భయం భయంగా జీవనయానం చేస్తూనే ఉంది. కనిపించని వైరస్ విపత్తు వలె కాకుండా కనిపించే దోమలు శతాబ్దాలుగా తమ కోరలతో మనుషుల్ని కాటు వేస్తూ ప్రజారోగ్య సమస్యను సృష్టించి మరో మహమ్మారి వలె మానవాళిని వెంటపడుతూనే ఉంది. శతాబ్దాల దోమ కాటుకు నేటికీ సమాధానం దొరకలేదు, వెతుకుతారనే ఆశలు కూడా సన్నగిల్లుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు దోమలను ప్రజలకు వదిలేసి, జాగ్రత్తగా ఉండండంటూ నీతి పలుకులు పలుకుతున్నారేగాని, దోమల నివారణకు సమగ్ర పథకాలను అమలు పరచడంలో విఫలమైనారని 70 శాతం ప్రజలు విశ్వసిస్తున్నారు. దోమ కాటు నుంచి రక్షణ పొందడానికి దాదాపు 44 శాతం కుటుంబాలు మస్కిటో రిపెలెంట్స్ మెషిన్స్, కాయిల్స్, రాకెట్స్, లిక్విడ్స్, స్ప్రేలు, క్రీమ్స్, ఫాగింగ్స్, పాచ్చెస్ లాంటి జాగ్రత్తల కోసం నెలకు కనీసం రూ 200/- వెచ్చిస్తున్నారు. ఇటీవల డెంగ్యూ వ్యాధిగ్రస్థుల సంఖ్య దినదినం పెరుగుతున్నదని అధ్యయనాలు వివరిస్తున్నాయి.

దోమ కాటు సంబంధ వ్యాధులు:

దోమ కాటుతో సంక్రమించే ప్రోటోజోవా, మైయాసిస్, హెల్మింథియాసిస్, వైరస్ లాంటి సూక్ష్మజీవుల కారణంగా వ్యాధులు కలుగుతాయి. అనాఫిలిస్ దోమ కాటుతో మలేరియా, ఎన్సిఫలైటిస్/ఫైలేరియాసిస్ లాంటి వ్యాధులు, ఏడెస్ రకం దోమ కాటుతో డెంగ్యూ, చికెన్ గున్యా, లింఫాటిక్ ఫైలేరియాసిస్, జీకా వైరల్ జ్వరం, యెల్లో వైరల్ ఫివర్ లాంటి రోగాలు, క్యూలెక్స్ రకం దోమ కాటుతో జపనీస్ ఎన్సిఫలైటిస్, వెస్ట్ నైల్ వైరస్, ఫైలేరియాసిస్ లాంటి ప్రాణాపాయ వ్యాధులు సంక్రమిస్తాయి. ప్రపంచవ్యాప్త వ్యాధుల్లో 17 శాతం అంటువ్యాధులు దోమ కాటు లాంటి వెక్టర్-బార్న్ రోగాలతో సతమతం అవుతున్నారని, ఏడాదికి 7 లక్షల మరణాలు నమోదు అవుతున్నాయని ఐరాస నివేదికలు తెలుయజేస్తున్నాయి. దోమ కాటుతో సంక్రమించే మలేరియా బారిన ఏడాదికి 219 మిలియన్ల ప్రజలు పడుతున్నారని, కనీసం 4 లక్షల మరణాలు నమోదు కావడం గమనించబడింది. ప్రపంచవ్యాప్తంగా 129 దేశాలకు చెందిన 3.9 బిలియన్ల ప్రజలు డెంగ్యూ బారినపడవచ్చని హెచ్చరిస్తున్నారు. భారత్‌లో 95 శాతం జనాభా అపరిశుభ్ర నివాస ప్రాంతాల్లో దోమలతో సహజీవనం చేస్తూ ఉండడంతో వ్యాధులు సంక్రమిస్తున్నాయి. దోమ కాటు వ్యాధులు అధికంగా ఒరిస్సా, ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, యంపీ, ఏపీ, మహారాష్ట్రా, గుజరాత్, కర్నాటక, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల మురికి వాడలు, గ్రామీణ, గిరిజ ప్రాంతాల్లో అధికంగా నమోదు అవుతున్నది.

మలేరియా టీకాలు రానున్నాయా ?

ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొనుటతో దోమ కాటు వ్యాధుల్ని నివారించవచ్చని తెలుసుకోవాలి. దోమ కాటు వ్యాధుల వల్ల విశ్వవ్యాప్తంగా దేశాలు అధిక ఆర్థిక వనరులను ఖర్చు చేయడం, దోమల నిర్మూలన పోరాటాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన బుర్కినా ఫాసో, సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (యస్ఐఐ)లతో పాటు పలు ప్రపంచ సంస్థలు ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ ఏక కణ జీవి కారణం మలేరియా వ్యతిరేక టీకాలను రూపొందించే పరిశోధనలు చేయడం, ఆ ఫలితాలు క్లినికల్ ట్రయల్స్ స్థాయిలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటీవల రూపొందించిన 'ఆర్21' మలేరియా టీకా 77 శాతం ఎఫికసీని ప్రదర్శించిందని తెలుస్తున్నది. యూకెకు చెందిన 'గ్లాస్కో స్మిత్ క్లైమ్', లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రేపికల్ మెడిసిన్ సమన్వయంతో రూపొందించిన 'మాస్విరిక్స్' టీకాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఈ మలేరియా టీకాను కెన్యా, మలావి, ఘానా లాంటి దేశాల్లో 8 లక్షల బాలలపై ప్రయోగించడం, 50 శాతానికి పైగా ఎఫికసీ గుర్తించడం కూడా జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. గ్లాస్కో సంస్థతో హైదరాబాద్‌కు చెందిన 'భారత్ బయోటెక్' కంపెనీ ఒప్పందం ద్వారా భువనేశ్వర్ కేంద్రంగా ఇండియాలో కూడా మలేరియా టీకా రూపొందించే ప్రయోగాలు కొనసాగనున్నాయని తెలుస్తున్నది.

డెంగ్యూ టీకాల ప్రయోగాలు:

ఏడెస్ ఏజిప్టీ రకం దోమ కాటుతో సంక్రమించే డెంగ్యూ వ్యాధి ఇండియాలో ప్రాణాంతకంగా మారుతున్నది. నాలుగు రకాలైన డెంగ్యూ వైరస్‌లు కనుగొనబడిన కారణంగా ఒకే రకమైన టీకా రూపొందించడం కష్టంగా తోస్తున్నది. 'డెంగ్వాక్సియ' అనబడే డెంగ్యూ టీకాను 'సనోఫీ పాస్చర్' రూపొందించగా 45-78 ఎఫికసీతో నాలుగు రకాల డెంగ్యూ వైరస్‌లకు వ్యతిరేకంగా క్రియాశీలతను ప్రదర్శించిందని అధ్యయనాలు వివరిస్తున్నాయి. కోవిడ్-19 టీకా రూపొందించిన మార్గంలోనే డెంగ్యూకు వ్యతిరేకంగా కూడా భారత్‌కు చెందిన 'జైడస్ కాడిలా' డియన్ఏ టీకాను రూపొందించడం జరుగుతున్నది.

దోమలు, ఈగలు లాంటి వెక్టర్-బార్న్ వ్యాధుల నివారణకు టీకాలను రూపొందించడం, వ్యాధులను నయం చేసే ఔషధాలు/చికిత్స మార్గాలు అందుబాటులో ఉంచడం, వ్యాధులు సంక్రమించకుండా పలు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమైనవిగా గుర్తించాలి. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం లాంటి సమస్యలున్న భారత్ లాంటి దేశాలకు దోమ కాటు అత్యంత ప్రమాదకరమైందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోవచ్చనే విషయాలను సామాన్య జనులు గుర్తించాలి, విద్యావంతులు దోమ కాటు తెచ్చే చేటును విస్తృత ప్రచారం చేయాలి. అందరం చేయి చేయి కలిపి దోమలు కని పించని ఆవాసాలను నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

PM-DAKSH కింద 2025 వరకు శిక్షణ పొందేందుకు 286.42 కోట్లు ఖర్చు చేసే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన ప్రధాన మంత్రి దక్షత ఔర్ కుశలత సంపన్న హిట్‌గ్రాహి (PM-DAKSH) యోజన అనేది 2020-21లో ప్రారంభించబడిన కేంద్ర రంగ పథకం. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం లక్ష్య సమూహాలు అంటే ఎస్‌సిలు, ఓబిసిలు, ఈబిసిలు, డిఎన్‌టిలు, వ్యర్థాలను ఎంచుకునే వారితో సహా సఫాయి కర్మచారిల యోగ్యత స్థాయిని పెంచడం మరియు వారి సామాజిక-ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి మరియు వేతన-ఉపాధి రెండింటిలోనూ ఉపాధి కల్పించడం. .

2020-21లో సుమారు 32,097 మంది ట్రైనీలు శిక్షణ పొందారు, వీరిలో 24,652 మంది శిక్షణ పొందారు. ఈ శిక్షణల కోసం మొత్తం ఖర్చు రూ. 44.79 కోట్లు. అదేవిధంగా, 2021-22లో, 42,002 మంది ట్రైనీలకు శిక్షణ ఇవ్వగా, వారిలో 31,033 మంది ట్రైనీలకు ఉపాధి కల్పించారు. రూ. ఈ శిక్షణల కోసం 68.22 కోట్లు ఖర్చు చేశారు. 2022-23లో 33,021 మంది శిక్షణ పొందారు, వారిలో 21,552 మంది శిక్షణ పొందారు. రూ. ఈ శిక్షణలపై 14.94 కోట్లు విడుదలయ్యాయి. ఈ విధంగా, ఎఫ్‌వై2020-21 నుండి 2022-23 వరకు, 1,07,120 మంది ట్రైనీలకు శిక్షణ ఇవ్వబడింది, వీరిలో 77,237 మంది ట్రైనీలు లాభదాయకమైన ఉపాధిని పొందారు. ఈ శిక్షణల కోసం ఖర్చు చేసిన మొత్తం రూ. 127.95 కోట్లు.

అదేవిధంగా, 2023-24 నుండి 2025-26 వరకు, 1,69,300 మంది ట్రైనీలకు (వరుసగా 2023, 2024 మరియు 2025లో 53,900, 56,450 మరియు 58,950 మంది ట్రైనీలతో సహా) శిక్షణ ఇవ్వాలని అంచనా వేయబడింది. మొత్తం రూ. ఈ శిక్షణల కోసం 286.42 కోట్లు వెచ్చించే అవకాశం ఉంది.

2023-24లో, పథకం అమలు కోసం 28 ప్రభుత్వ మరియు 84 ప్రైవేట్ శిక్షణా సంస్థలు ఎంప్యానెల్ చేయబడ్డాయి. ఈ 112 ఎంప్యానెల్ శిక్షణా సంస్థలలో 95,000 కంటే ఎక్కువ ట్రైనీ లక్ష్యాలు పంపిణీ చేయబడ్డాయి.

వార్షిక ప్రాతిపదికన ఇన్‌స్టిట్యూట్‌లను ఎంప్యానెల్ చేసే పద్ధతి నిలిపివేయబడింది మరియు ఇప్పుడు ఇన్‌స్టిట్యూట్‌లు సంతృప్తికరమైన భౌతిక మరియు ఆర్థిక పురోగతికి మరియు పథకం అమలుకు సంబంధించిన ఏవైనా అవకతవకలకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్‌లకు సంబంధం లేకుండా కనీసం మూడేళ్ల కాలానికి ఎంప్యానెల్ చేయబడ్డాయి.

మొట్టమొదటిసారిగా, రాష్ట్రాలు, జిల్లాలు, ఉద్యోగ పాత్రలు మొదలైనవాటిని కేటాయించేటప్పుడు, పారదర్శక ప్రక్రియను అనుసరించారు, దీని కారణంగా 82 ఆకాంక్షాత్మక జిల్లాలతో సహా 411 జిల్లాలు అమలు కోసం కవర్ చేయబడ్డాయి.

భారతీయ శాసనంలో దివ్యాంగ జనులకు అవమానకరమైన పదజాలాలను సుయో మోటుగా ప్రధాన కమిషనర్ స్వీకరించారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:21.11.2023న "ది హిందూ" దినపత్రికలో ప్రచురితమైన వార్తలో, వికలాంగుల హక్కుల చట్టం, 2016లోని సెక్షన్ 75 ప్రకారం వికలాంగుల ప్రధాన కమిషనర్ న్యాయస్థానం తన ఆదేశం ప్రకారం స్వయంచాలకంగా విచారణ చేపట్టింది. చెన్నై ఎడిషన్) 'పోస్ట్ ఆఫీస్ ఆటిస్టిక్ మనిషి కోసం 'పిచ్చి ఖాతాను' తెరుస్తుంది; దావా వేశారు'.

వార్తా అంశం ప్రకారం, ఒక సీనియర్ సిటిజన్ కొన్ని నెలల క్రితం చెన్నైలోని GKM పోస్టల్ కాలనీ పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించి టెలికాం ఫ్యామిలీ పెన్షనర్ అయిన తన ఆటిస్టిక్ కొడుకు పేరు మీద సేవింగ్స్ ఖాతా మరియు టర్మ్ డిపాజిట్ ఖాతాను తెరవడానికి వచ్చాడు. అతను తన కుమారుని జాతీయ వైకల్య గుర్తింపు కార్డు మరియు నేషనల్ ట్రస్ట్ యాక్ట్ కింద ఇచ్చిన గార్డియన్‌షిప్ సర్టిఫికేట్‌ను అందించి గార్డియన్ ఆపరేటెడ్ ఖాతాను తెరవాలని అభ్యర్థించాడు. అతని ఖాతా తెరవబడింది, అయితే వలసరాజ్యాల కాలం నాటి చట్టాన్ని ఉటంకిస్తూ, ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంక్ చట్టం, 1873లోని సెక్షన్ 12, తపాలా శాఖ ఖాతాను "పిచ్చి ఖాతా"గా వర్గీకరించే సున్నిత పద్ధతిని కొనసాగిస్తోంది.

RPwD చట్టంలోని సెక్షన్ 13ని నోటీసులో ఉదహరించారు, వికలాంగులు తమ ఆర్థిక వ్యవహారాలను నియంత్రించడానికి ఇతరులతో సమానంగా హక్కులు కలిగి ఉంటారని మరియు బ్యాంకు రుణాలు మరియు ఇతర రకాల ఆర్థిక క్రెడిట్‌లను పొందేందుకు మరియు చట్టపరమైన సామర్థ్యాన్ని ఆస్వాదించడానికి తగిన ప్రభుత్వం హామీ ఇస్తుంది. వికలాంగుల స్వయంప్రతిపత్తి, గౌరవం మరియు గోప్యత గౌరవించబడాలని చట్టంలోని సెక్షన్ మరియు పీఠిక కూడా అందిస్తుంది.

యుఎన్ డిసేబిలిటీ ఇన్‌క్లూజన్ స్ట్రాటజీలో భాగంగా 2019లో ఐక్యరాజ్యసమితి ప్రారంభించిన వికలాంగ భాషా మార్గదర్శకాలను కూడా నోటీసు ఉదహరించింది, ఇది సాధారణంగా ఉపయోగించే వివిధ పదాలను జాబితా చేసింది, వీటిని నివారించాలి మరియు యుఎన్ సిఫార్సు చేసిన సంబంధిత నిబంధనలతో అలాంటి నిబంధనలను కూడా మ్యాప్ చేసింది. యుఎన్ యొక్క విధానం రాబోయే దశాబ్దంలో వైకల్యం చేరికపై ఐక్యరాజ్యసమితి వ్యవస్థకు అత్యున్నత స్థాయి నిబద్ధత మరియు దృష్టిని ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు వికలాంగుల హక్కులపై కన్వెన్షన్ అమలు కోసం ఒక సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం మరియు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం 2030 ఎజెండా, ఇతర అంతర్జాతీయ మానవ హక్కుల సాధనాలు మరియు అభివృద్ధి మరియు మానవతా కట్టుబాట్లు.

ప్రగతి భవన్‌ను మహాత్మ జ్యోతిబాపూలే భవన్‌గా మార్చడం హర్షణీయం

-బిసి ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఏ.లతా ముదిరాజ్

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ప్రగతి భవన్‌ను మహాత్మ జ్యోతిబాపూలే భవన్ గా మార్చుతూ తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బిసి ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఏ.లతా ముదిరాజ్ పేర్కొన్నారు.బీసీలు రాజ్యాధికారం కోసం దృఢమైన సంకల్పంతో క్షేత్రస్థాయి పోరాటాల నేపద్యం బీసి ల ఆకాంక్షలపై, అవకాశాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం శుబపరినామమన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా ప్రగతి భవన్ పేరు మార్చడం తోపాటు దానిని మార్చి ప్రజా దర్బార్ గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి రాష్ట్ర మహిళా ఐక్యవేదిక తరపున అభినందనలతోపాటు ధన్య వాదాలు తెలిపారు.మహాత్మా జ్యోతి రావు పూలే భారతీయ జాతి నిర్మాత. సామాజిక శాస్త్ర వేత్త. దేశంలో పేద బాల బాలికలందరికి విద్య అందాలని , పాఠశాలలు స్థాపించారు. వితంతువులు తాను పోవద్దని ఆశ్రయం కల్పించారన్నారు.కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసారు. మద్యపానం నిషేదం కోసం బ్రిటిష్ వారిని ఒప్పించారు. అంబేద్కర్ జ్యోతి రావు పూలే , సంఘం సంస్కర్త, విద్యావేత్త సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టడం ద్వారా గొప్పు స్ఫూర్తి ని అందించారన్నారు.ప్రజలెన్నుకున్న ప్రతినిధి ప్రజలకు దొరకకుండా పెట్టిన కంచెలు. గేట్లను తొలగించి ప్రజలకు అందుబాటులో కి తెచ్చిన ముఖ్యమంత్రి నిర్ణయం ప్రశంసనీయం. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడానికి నిర్ణయించి అందరికీ తలవులు తెరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున ధన్య వాదాలు.

నేడు ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0లో ప్రసంగించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 డిసెంబరు 9న ఉదయం 10:30 గంటలకు సాంకేతికార్థిక రంగంలో ప్రపంచ మేధా నాయకత్వ వేదికైన ఇన్ఫినిటీ ఫోరమ్ రెండో సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా పాల్గొంటారు. అలాగే ఇందులో పాల్గొంటున్న వారినుద్దేశించి కూడా ఆయన ప్రసంగిస్తారు.

ఈ కార్యక్రమాన్ని ఉజ్వల గుజరాత్ ప్రపంచ సదస్సు-2024కు సన్నాహకంగా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అంతర్జాతీయ ఆర్థిక సేవా కేంద్రాల ప్రాధికార సంస్థ (ఐఎఫ్ఎస్‌సిఎ), 'గిఫ్ట్' సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్త ప్రగతిశీల ఆలోచనలు, తీవ్ర మస్యలు, వినూత్న సాంకేతికతల అన్వేషణ, చర్చలు, పరిష్కారాలు, అవకాశాల రూపకల్పనకు ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0 ఒక వేదికగా ఉపయోగపడుతుంది.ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0 సమావేశానికి 'గిఫ్ట్-ఐఎఫ్ఎస్‌సి: నవతరం ప్రపంచ ఆర్థిక సేవలకు జీవనాడి' అన్నది ఇతివృత్తంగా ఉంటుంది. ఇది కింది మూడు విభాగాల సమాహారంగా ఉంటుంది:-

ప్రతి ట్రాక్‌లో ఒక సీనియర్ పారిశ్రామిక అగ్రగామి ప్రతినిధి ఇన్ఫినిటీ ప్రసంగంతోపాటు భారత్ సహా ప్రపంచవ్యాప్త ఆర్థికరంగ పరిశ్రమ నిపుణులు-వృత్తిదారులతో బృంద చర్చ కూడా నిర్వహించబడుతుంది. ఇది ఆచరణాత్మక ఆలోచనలను, అనుసరణీయ పరిష్కారాలను సూచిస్తుంది.

ఇన్ఫినిటీ వేదికపై భారతదేశంతోపాటు అమెరికా, యుకె, సింగపూర్, దక్షిణాఫ్రికా, యుఎఇ, ఆస్ట్రేలియా, జర్మనీ సహా 20కిపైగా ప్రపంచ దేశాల నుంచి 300 మందికిపైగా సిఎక్స్ఒ' ప్రతినిధులతో కూడిన బలమైన ఆన్‌లైన్ ప్రేక్షక భాగస్వామ్యం కనిపించనుంది. ఈ కార్యక్రమానికి విదేశీ విశ్వవిద్యాలయాల ఉప-కులపతులు, విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు కూడా హాజరవుతారు.

కొత్త ప్రభుత్వానికి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ శుభాకాంక్షలు

-పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రజా ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకావడం అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులకు. ..ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ శుభాకాంక్షలు తెలియజేసింది. గురువారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు శాసం రంగయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి మానవ మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తక్షణమే పూర్తిగా ఆపేలా తక్షణమే పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో కోరారు. దాంతోపాటు ప్లాస్టిక్ సంచులకు ప్రతిగా బయో డీగ్రేడ బుల్ సింగల్ యూస్ సంచులు అందుబాటులో తెచ్చేలా బలమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమం త్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేసింది. ఈరోజు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గానికి కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ ఎడిటర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి హరిప్రసాద్ , ప్రధాన కార్యదర్శి ఎం ఏ రఫీ తెలిపారు. మీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఇందుకు మా పాత్రికే సోదరులు తమ వంతు తగిన విధంగా కృషి చేస్తారని పేర్కొన్నారు. గత కాలంలో జర్నలిస్టులు, ఎడిటర్లు ఎన్నో ఓడి దుడుకలు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టులకు రక్షణ కల్పించి, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత తొమ్మిదిన్నరేళ్ళుగా తెలంగాణ మీడియా, వాటిలో పని చేస్తున్న జర్నలిస్టులకు అనేక అవమానాలు, ఛీత్కారాలు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం నడవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేస్తారని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ ఎడిటర్ అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి హరిప్రసాద్ , ఎం ఏ రఫీ లు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. గ్రూప్ -2 నోటిఫికేషన్ విడుదల

అమరావతి, డిసెంబర్ 8:ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశాలు జారీ చేసింది జగన్ సర్కార్. 897 పోస్టులు భర్తీ చేయనుంది ఏపీఎస్పీ. ఇందులో ఎగ్జిక్యూటివ్ పోస్టులు 331, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 566 ఉన్నాయి. డిసెంబర్ 21 నుంచి జనవరి 10 వరకు ధరఖాస్తుల స్వీకరణ జరగనుండగా.. ఫిబ్రవరి 25 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహించనున్నారు. గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలతో ఏపీ నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన చంద్రబాబు

రాష్ట్రంలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటిస్తున్నారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి పంట నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నేడు తెనాలి, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. రాత్రికి బాపట్ల లోనే బస చేస్తారు. పర్యటనకు వెళ్తూ దారిలో దేవేంద్రపాడు వద్ద నిరసన చేస్తున్న రైతులను చూసి ఆగి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఆయనతో తమ ఆవేదనను పంచుకున్నారు. పంట నష్టం అంచనాకు ప్రభుత్వం ఇంతవరకు రాలేదని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు మరో మూడు నెలల్లో తొలగిపోతాయని హామీ ఇచ్చారు. తాను పర్యటిస్తున్నానని జగన్ హడావుడిగా బయల్దేరారని విమర్శించారు. పొలాల్లో ఉండి రైతుల కష్టాలు తెలుసుకోవాల్సిన మంత్రులు ఎక్కడని నిలదీశారు. పంటబీమా ప్రీమియం కూడా చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అందరికీ అండగా ఉంటా.. బాధితులందరినీ ఆదుకుంటా.. జగన్

అమరావతి, డిసెంబర్ 8: మైచాంగ్ తుఫాను బాధితులందరికీ అండగా ఉంటాం. నాలుగు రోజుల్లో ఒకవైపు పరిహారం చెల్లింపులు, మరోవైపు అధికారుల నివేదిక మేరకు రూ.32 కోట్ల తక్షణ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రతిపదికన పూర్తి చేస్తాం. దెబ్బతిన్న ప్రతి ఎకరా పంటకు పరిహారం చెల్లించే చర్యలు తీసుకుంటాం. ఎవ్వరూ అధైర్య పడవద్దు. " అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. తుఫాను దెబ్బతిన్న ప్రాంతాల సందర్శనలో భాగంగా ఈరోజు ఆయన తిరుపతి జిల్లా వాకాడు మండలానికి వచ్చారు. మండలంలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. బాలిరెడ్డి పాలెం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా ఇటు తిరుపతి అటు నెల్లూరు జిల్లాల్లో నష్టాన్ని తిలకించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ తమ జిల్లా పరిధుల్లో సంభవించిన నష్టాలను వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ? కురవాల్సిన వర్షపాతంలో సగం వర్షం నాలుగైదు రోజుల్లో కురవడంతో జిల్లాలో అపార నష్టం సంభవించిందని గుర్తించామన్నారు.

పటిష్టమైన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా నీటి ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో అధికారులు కృషి చేశారన్నారు. తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు ప్రతి బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమన సహాయం కింద రూ.2,500 అందిస్తున్నామని చెప్పారు. మరో నాలుగు రోజుల్లో పరిహారం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ తక్షణ మరమ్మతులతో చేసే పునరుద్ధరణ పనులు కూడా చేపట్టేందుకు అధికారుల ప్రతిపాదన మేరకు రూ.32 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఇప్పటి లెక్కల ప్రకారం దాదాపు 13వేల ఎకరాల వరిపంట, 7 వందల ఎకరాల ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిందని, ఆ నష్టానికి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతూ నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందుతుందని, ఆ విషయంలో రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. స్వర్ణముఖి గండి పడిన చోటిని చూశానని, స్థానికుల కోరికపై శాశ్వత పరిష్కారం కింద రూ.30 కోట్లతో బ్రిడ్జిని నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆపై వేదిక వద్ద కొందరు బాధితులతో మాట్లాడి వారినుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

అంతకుముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ లో కోట మండలం కేంద్రం విద్యానగర్ మైదానం చేరుకున్నారు. ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వెంట జిల్లా ఇంచార్జి మంత్రి అయిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కె.నారాయణ స్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి వున్నారు. విద్యానగర్ హెలిప్యాడు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం.గురుమూర్తి, నెల్లూరు జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్సీ లు యం.మురళి, కల్యాణ చక్రవర్తి, పి.చంద్ర శేఖర్ రెడ్డి,

తుమ్మలను గెలిపించిన యాదవ కురుమలకు కృతజ్ఞతలు

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్

ఖమ్మం, డిసెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గంలో

దాదాపు 45000 మంది ఉన్న యాదవ కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా వర్గాలకతీతంగా సమన్వయిల్ని పరిష్కరించుకుందామని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ వేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంలోనే తుమ్మల క్యాంపు కార్యాలయం లో యాదవ కురుమల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎన్ఎస్పి స్థలంలో వెయ్యి గజాలలో కమ్యూనిటీ హాలు కట్టిస్తానని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పిస్తానని గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి పరుస్తానని వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని అంతేకాకుండా యాదవ కురుమలలో చీలికలు తెచ్చి నచ్చని వారిపై అక్రమంగా కేసులు పెట్టి దౌర్జన్యంగా జైలుకు పంపించిన ఘనత ఆయనకే దక్కిందని ఆ పాపం తగిలిందని కసితో యాదవ కురుమలు ఓడించారని దుయ్యబట్టారు. కుట్రలు కుతంత్రాలు తెలియని మచ్చలేని ప్రజా నాయకుడిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధిని మాత్రమే కాంక్షిస్తారని అదేవిధంగా నీతి నిజాయితీలకు మారుపేరైన జిల్లావ్యాప్తంగా మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శీనన్న, తుమ్మలను అఖండ మెజారిటీతో గెలిపించిన మనమంతా వారి హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవుల, కురుమల సమస్యలను పరిష్కరించుకుందా మని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు ఈర్ల వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీనివాస్, జోనబోయిన పాపయ్య, సత్తి మోహన్ రావు, అంగడాల నరసింహారావు, దొంతబోయిన ఉపేందర్, చంద్రకాని వెంకన్న, కాలువ నరసింహారావు, చంద్రకాని లింగయ్య, బట్ట కోటేశ్వరరావు, మారుతి రామారావు, మెరిగల ఉపేందర్, పొదిల పెద్ద పాపారావు, పొదిల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్‌వెస్టర్స్ సమిట్ 2023' ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:ఉత్తరాఖండ్ లోని దెహ్రాదూన్ లో గల ఫారెస్ట్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ లో జరుగుతున్న 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్‌వెస్టర్స్ సమిట్ 2023' ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ప్రారంభించారు. శ్రీ నరేంద్ర మోదీ ఈ సందర్భం లో ఏర్పాటైన ఒక ప్రదర్శన ను పరిశీలించడం తో పాటు, గ్రౌండ్ బ్రేకింగ్ వాల్ ను కూడా ఆవిష్కరించారు. సశక్త్ ఉత్తరాఖండ్ ను మరియు బ్రాండ్ హౌస్ ఆఫ్ హిమాలయాస్ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'శాంతి నుండి సమృద్ధి' అనేది ఈ శిఖర సమ్మేళనం యొక్క ఇతివృత్తం గా ఉంది.

ఈ సందర్భం లో పరిశ్రమ రంగ ప్రముఖులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. అదానీ గ్రూపు డైరెక్టరు మరియు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ప్రణవ్ అదానీ మాట్లాడుతూ, ఉత్తరాఖండ్ ప్రైవేటు రంగం సంబంధి పెట్టుబడికి అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాల లో ఒక గమ్యస్థానం గా మారింది అన్నారు. దీనికి కారణం ఇటీవలి కాలాల్లో వృద్ధి మరియు అభివృద్ధి ల పట్ల రాష్ట్రం అనుసరిస్తున్న విధానమే అని ఆయన అన్నారు. ఈ విధానం లో భాగం గా ఏక సూత్ర ఆమోదాలు, స్వార్థాత్మకమైనటువంటి భూమి ధరలు, తక్కువ ఖర్చు లో విద్యుత్తు లభ్యత మరియు సమర్థమైన పంపిణీ వ్యవస్థ, ఉన్నత నైపుణ్యాలు సొంతం చేసుకొన్న శ్రమ శక్తి లతో పాటు, జాతీయ రాజధాని కి సమీపం లో ఉండడం, ఇంకా చాలా భద్రమైన చట్టం మరియు సురక్ష వాతావరణం ఈ రాష్ట్రం కలిగి ఉంది అని ఆయన వివరించారు. రాష్ట్రం లో తమ సంస్థ కార్యకలాపాల ను విస్తరించే దిశ లో తాము సిద్ధం చేసిన ప్రణాళిక లు మరియు మరిన్ని పెట్టుబడులు, మరిన్ని ఉద్యోగాలు కల్పించడం గురించి శ్రీ అదానీ తెలియ జేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రాని కి అదే పనిగా ఇస్తున్న సమర్థన కు గాను ప్రధాన మంత్రి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం లో ప్రజలు ఆయన అంటే అపూర్వ మైన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు అని శ్రీ అదానీ అన్నారు.

జెఎస్‌డబ్ల్యు చైర్ మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సజ్జన్ జిందల్ ఉత్తరాఖండ్ రాష్ట్రం తో ప్రధాన మంత్రి కి ఉన్న అనుబంధాన్ని గురించి ప్రత్యేకం గా ప్రస్తావించారు. కేదార్ నాథ్ మరియు బద్రీనాథ్ లలో అభివృద్ధి పథకాల విషయం లో ఈ సంగతి తన అనుభవం లోకి వచ్చింది అని శ్రీ జిందల్ తెలిపారు. దేశం యొక్క స్వరూపాన్ని మార్చివేసినట్లు ప్రధాన మంత్రి చేసిన ప్రయాసల ను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భం లో జిడిపి వృద్ధి ని గురించి ఆయన పేర్కొనడం తో పాటు, త్వరలో భారతదేశం ప్రపంచం లో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా మారబోతోందని చెప్పారు. ఒక గ్లోబల్ సూపర్ పవర్ గా అయ్యేందుకు భారతదేశం సాగిస్తున్న యాత్ర లో ప్రధాన మంత్రి యొక్క నాయకత్వాని కి శ్రీ జిందల్ ధన్యవాదాలు తెలియ జేశారు. దేశవ్యాప్తం గా తీర్థయాత్ర స్థలాల కు సంధానం సదుపాయాన్ని మెరుగు పరచడం అనే అంశం లో ప్రభుత్వం తీసుకొంటున్న శ్రద్ధ ను గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఉత్తరాఖండ్ లో సుమారు గా 15,000 కోట్ల రూపాయల పెట్టుబడి ని తీసుకు రావడం కోసం కంపెనీ ఒక ప్రణాళిక ను అమలు పరచనుందని, అంతేకాకుండా, 'క్లీన్ కేదార్ నాథ్ ప్రాజెక్టు'ను నవంబరు లోనే మొదలు పెట్టిందని కూడా ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం అందిస్తున్న సమర్థన కు గాను ఆయన ధన్యవాదాల ను వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క అభివృద్ధి ప్రస్థానం లో కంపెనీ సమర్థన ను కొనసాగిస్తుంది అని ప్రధాన మంత్రి కి ఆయన హామీ ని ఇచ్చారు.

ఐటిసి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ పురి జి-20 శిఖర సమ్మేళనం యొక్క సాఫల్యాన్ని గుర్తు కు తీసుకు వస్తూ, గ్లోబల్ సౌత్ ఆశయాల సాధన కు ప్రధాన మంత్రి వకాల్తా పుచ్చుకోవ డాన్ని, మరి అలాగే ప్రధాన మంత్రి యొక్క ప్రపంచ స్థాయి రాజకీయ కుశలత ను మెచ్చుకొన్నారు. గడచిన కొన్నేళ్ళలో ప్రయోజన పూర్వకమైన టువంటి విధాన సంబంధి కార్యక్రమాలు అనేకం తెర మీద కు రావడం తో, ప్రపంచం అనేక విధాలైన సవాళ్ళ తో నతమతం అవుతుంటే, భారతదేశం మాత్రం సానుకూల వాతావరణం లో ఉండగలిగింది అని ఆయన అన్నారు. ఆర్థిక వ్యవస్థ లో అనేక రంగాలు మార్పు చెందడం, మరి జిడిపి సంఖ్యలు ఈ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి అని ఆయన అన్నారు. నాయకత్వం కల్పించిన టువంటి ఒక స్థితి ఏదైతే ఏర్పడిందో, తత్ఫలితం గా ప్రపంచం అంతటా చూసుకొంటే, ఈ దశాబ్దం భారతదేశాని కి చెందుతుంది అని కొందరు, అసలు ఈ శతాబ్దం భారతదేశానిదే అని కొందరు అంటున్నారు అని ఆయన అన్నారు.

పతంజలి' యొక్క వ్యవస్థాపకుడు మరియు యోగ గురువు శ్రీ బాబా రామ్‌దేవ్ తన ప్రసంగం లో ప్రధాన మంత్రి ని 'వికసిత్ భారత్' యొక్క దార్శకుని గా పేర్కొన్నారు. అంతేకాదు, ఆయన 140 కోట్ల మంది భారతదేశ పౌరులకే కాకుండా, ప్రపంచాని కి కూడా ఒక కుటుంబ సభ్యుడు అని శ్రీ బాబా రామ్‌దేవ్ అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ విలువ కలిగిన ఆర్థిక వ్యవస్థ అనే ప్రధాన మంత్రి పెట్టుకొన్న లక్ష్యం గురించి శ్రీ బాబా రామ్‌దేవ్ ప్రముఖం గా ప్రకటించారు. ఈ దిశ లో పెట్టుబడుల ను తీసుకు రావడం తో పాటు, ఉద్యోగ అవకాశాల కల్పన లో పతంజలి అందిస్తున్న తోడ్పాటుల ను గురించి ఆయన ప్రస్తావించారు. రాబోయే కాలాల్లో 10,000 కోట్ల కు పైచిలుకు పెట్టుబడులు మరియు 10,000 కోట్ల కు మించిన ఉద్యోగాల కల్పన కు సంబంధించి ప్రధాన మంత్రి కి ఆయన హామీ ని ఇచ్చారు. ఒక 'న్యూ ఇండియా'ను ఆవిష్కరించడం లో ప్రధాన మంత్రి యొక్క దృఢ సంకల్పాన్ని మరియు ఇచ్ఛాశక్తి ని ఆయన ప్రశంసించారు. రాష్ట్రం లో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం లో ఉత్తరాఖండ్ యొక్క ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయాసల ను కూడా శ్రీ బాబా రామ్‌దేవ్ ప్రశంసించారు. రాష్ట్రం లో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయవలసింది గా కార్పొరేట్ లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి నాయకత్వం లో రాష్ట్రం లోని పర్యటన, వైద్యం, విద్య, వ్యవసాయం, సంధానం మరియు? మౌలిక సదుపాయాల రంగాల లో జరిగిన అభివృద్ధి ని కూడా ఆయన హర్షించారు. భారతదేశాన్ని ఒక ప్రపంచ స్థాయి ఆర్థిక ప్రబల శక్తి గా తీర్చిదిద్దాలన్న ప్రధాన మంత్రి సంకల్పాన్ని బలపరచాలని, అలాగే ఒక 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించాలని, ఇన్వెస్టర్ లకు శ్రీ బాబా రామ్‌దేవ్ విజ్ఞప్తి చేశారు. దేశం యొక్క అభివృద్ధి కోసం దిశ ను, దృష్టి కోణాన్ని మరియు ముందు చూపును అందిస్తున్నందుకు గాను ప్రధాన మంత్రి కి ధన్యవాదాల ను ఎమ్మార్ ఇండియా సిఇఒ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి వ్యక్తం చేశారు. ఒక 'వికసిత భారత్' గా దేశం సాగిస్తున్న యాత్ర లో భాగం పంచుకోవడాని కి కార్పొరేట్ జగతి కంకణం కట్టుకొంటుంది అని ఆయన అన్నారు. భారతదేశం-యుఎఇ సంబంధాల లో క్రొత్త చైతన్యం చోటుచేసుకొందని కూడా ఆయన పేర్కొన్నారు. ఎమ్మార్ యొక్క ప్రధాన కేంద్రం ఉన్నది యుఎఇ లోనే. భారతదేశం పట్ల ప్రపంచం యొక్క దృక్పథం లో సకారాత్మకమైన పరివర్తన రావడాన్ని గురించి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి ప్రముఖం గా పేర్కొన్నారు. జిఎస్‌టి వంటి విధాన పరమైన సంస్కరణ లు అనేకం అమలయ్యాయని, మరి పారిశ్రామిక జగతి కి క్రొత్త క్రొత్త అవకాశాలు ఫిన్ టెక్ విప్లవం ద్వారా అందివస్తున్నాయని ఆయన అన్నారు.

టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూశన్స్ యొక్క చైర్ మన్ శ్రీ ఆర్. దినేశ్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి యొక్క దూరదృష్టి యుక్త నాయకత్వం పట్ల తమ కంపెనీ యొక్క నిబద్ధత ను గురించి పునరుద్ఘాటించారు. ఉత్తరాఖండ్ యొక్క వృద్ధి గాథ లో తమ సంస్థ అందించిన తోడ్పాటుల ను గురించి ఆయన వివరించారు. టైర్ లు మరియు ఆటో కంపోనంట్స్ ల తయారీ విభాగాలు, ఇంకా లాజిస్టిక్స్ సంబంధి సేవలు మరియు ఆటో రంగం గురించి ఆయన కొన్ని ఉదాహరణల ను ఇచ్చారు. తయారీ రంగం లో మరియు గోదాము సామర్థ్యం విషయం లో అదనపు పెట్టుబడులు పరం గా కంపెనీ కి ఉన్న పథకాల ను గురించి ఆయన వెల్లడించారు. వీటి ద్వారా సంస్థ తాలూకు వివిధ కంపెనీల లో 7,000 లకు పైగా ఉద్యోగాల సృష్టి జరుగుతుంది అని ఆయన వెల్లడించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితుల కు అనుగుణం గా ఆర్థిక సహాయ సంబంధి సమర్థన, ఇంకా అదనపు నైపుణ్యాల సాధన ల ద్వారా ఆటో మార్కెట్ రంగం లో సహ భాగస్వాముల తో కలసి ముందంజ వేసేందుకు తమ కంపెనీ సిద్ధం గా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. ఒక లక్ష మంది కి పైగా వ్యక్తుల కు కౌన్సెలింగ్ మరియు సమర్థన అందించడం కోసం 10 నమూనా కెరియర్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సిఐఐ యొక్క అధ్యక్షుని హోదా లో ఆయన వాగ్దానం చేశారు. ఆతిథ్యం, ఆరోగ్య సంరక్షణ మరియు అడ్వాన్స్‌డ్ వేస్యుఫాక్చరింగ్ రంగాల లో 10,000 మంది కి శిక్షణ ను అందించగలిగిన సామర్థ్యం కలిగి ఉండే ఒక స్పెశాలిటీ మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయబోయే మొదటి రాష్ట్రం గా ఉత్తరాఖండ్ నిలువబోతోంది అని ఆయన తెలిపారు.

రెండవసారి ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ గారు అఖండ విజయం సాధించినందుకు ఈ విజయానికి ముఠా జై సింహ గారి కృషి ఎంతో ఉన్నందుకు వారిద్దరిని గాంధీనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్టి ప్రేమ్ ఘనంగా సత్కరించారు

ప్రొటెమ్ స్పీకర్‌గా ఉంటే ప్రమాణం చేసేది లేదు - రాజాసింగ్

హైదరాబాద్, డిసెంబర్ 8:ప్రొటెమ్ స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉండగా ఆయన సమక్షంలో తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే ప్రసక్తే లేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అ తెగేసి చెప్పారు.. తెలంగాణ అసెంబ్లీకి పూర్తి స్థాయి స్పీకర్ వచ్చిన తర్వాతే ఆయన ఛాంబర్‌లో తాను ప్రమాణ స్వీకారం చేస్తానన్నారు.

కాగా, రాజాసింగ్ 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆయన ప్రొటెమ్ స్పీకర్ వద్ద ప్రమాణ స్వీకారం చేయలేదు. అప్పట్లో ప్రొటెమ్ స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ వ్యవహరించగా దేశం, ధర్మం పట్ల గౌరవం లేని పార్టీకి ఇచ్చారని ఆరోపిస్తూ అప్పుడూ ఆయన ప్రమాణ స్వీకారం చేయలేదు.

స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాతే స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడు కూడా తాను పూర్తి స్థాయి స్పీకర్ నియమించిన తర్వాతే ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేస్తానని రాజాసింగ్ పేర్కొన్నారు..

తృణధాన్యాల ఉత్పత్తికి ప్రోత్సాహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:2023 సంవత్సరాన్ని అంతరాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ఐక్యరా జ్యసమితి సాధారణ సభ (యూఎన్‌జీఏ) ప్రకటించింది. 2022-23లో, దేశంలో తృణధాన్యాల (శ్రీ అన్న) మొత్తం ఉత్పత్తి 17.32 మిలియన్ టన్నులు. 2022-23లో రాష్ట్రం/యూటీ వారీగా తృణధాన్యాల (శ్రీ అన్న) ఉత్పత్తి వివరాలు అనుబంధం-ఎలో ఉన్నాయి.

ఐవైఎం 2023 లక్ష్యాలను సాధించడానికి, తృణధాన్యాల (శ్రీ అన్న) వినియోగాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం (ఐవైఎం) 2023 వేడుకల పట్ల భారత ప్రభుత్వం బహుళ- భాగస్వామ్య విధానాన్ని అమలు చేస్తోంది. మిల్లెట్ (శ్రీ అన్న) ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచడానికి 28 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లోని అన్ని జిల్లాల్లో జాతీయ ఆహార భద్రత కార్యక్రమం (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద పోషక-తృణధాన్యాలపై ఉప-మిషన్‌ను కేంద్ర వ్యవసాయం డ రైతు సంక్షేమ శాఖ అమలు చేస్తోంది.

ఎన్ఎఫ్ఎస్ఎం?న్యూట్రి సెరెల్స్ ఉప-మిషన్ కింద, పంట ఉత్పత్తి డ సంరక్షణ సాంకేతికతలు, పంట ఆధారిత ప్రదర్శనలు, కొత్తగా విడుదలైన వంగడాలు/హైబ్రిడ్ విత్తనాల ఉత్పత్తి డ పంపిణీ, సమీకృత పోషక డ చీడల నిర్వహణ పద్ధతులు, మెరుగైన వ్యవసాయ పనిముట్లు/ఉపకరణాలు/వనరుల సంరక్షణ యంత్రాలు, నీటి పొదుపు పరికరాలు, పంటల సీజన్‌లో శిక్షణ ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంచడం, కార్యక్రమాలు/కార్యశాలలు నిర్వహిం చడం, విత్తన కిట్‌ల పంపిణీ, ప్రింట్ డ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం వంటివి రాష్ట్రాలు/యూటీల ద్వారా జరుగుతాయి.

'శ్రీ అన్న'కి భారతదేశాన్ని అంతర్జాతీయ కేంద్రంగా హబ్‌గా మార్చేందుకు, జాతీయ డ అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అభ్యాసాలు, పరిశోధనలు, సాంకేతికతలను పంచుకోవడానికి హైదరాబాద్‌లోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్'ను (ఐఐఎంఆర్) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రకటించడం జరిగింది.

ఎన్ఎఫ్ఎస్ఎం?న్యూట్రి సెరెల్స్ కింద 2022-23లో రాష్ట్రం/యూటీల వారీగా నిధుల కేటాయింపు, విడుదల, వ్యయం (కేంద్రం వాటా) వివరాలు అనుబంధం ఎఎలో ఉన్నాయి.

కేంద్ర వ్యవసాయం డ రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం ఇచ్చారు.

ప్రయాణీకుల రక్షణ, భద్రత పౌర విమానయాన శాఖకు అత్యంత ప్రధానమైనవి - జ్యోతిరాదిత్య ఎం. సింధియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: పౌరవిమాన యాన మంత్రిత్వ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇచ్చేది ప్రయాణీకుల రక్షణ, భద్రతకు. ప్రయాణీకుల భద్రత కోసం అన్ని విమానాశ్రయాల వద్ద బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బిసిఎఎస్) కావలిగా ఉండగా, వారి రక్షణను నిర్ధారించేందుకు డిజిసిఎ సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ (సిఎఆర్- పౌరవిమాన అవసరాలను) జారీ చేసిందిజ

ఎవరైనా ప్రయాణికునకు సంబంధించి నియమాలను ఉల్లంఘించారనే సమాచారం వచ్చీరాగానే మంత్రిత్వ శాఖ, సంబంధిత వైమానిక సంస్థను లేదా విమానాశ్రయాన్ని స్పందన కోరుతుంది.

ఒకవేళ, విమానాశ్రయంలేదా వైమానిక సంస్థ తప్పు చేసినట్టు భావిస్తే మంత్రిత్వ శాఖ వారికి జరిమానా విధిస్తుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర పౌరవిమానయాన, ఉక్కు మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా సోమవారం రాజ్యసభలో అనుబంధ ప్రశ్న సందర్భంగా సమాధానంగా ఈ సమాచారాన్ని అందించారు.

తొలి 65 సంవత్సరాలలో 74 విమానాశ్రయాలు ఉండేవని, ఇప్పుడు 149 విమానాశ్రయాలు/హెలికాప్టర్లు/ వాటర్ ఎయిరోడ్రోంలు ఇప్పుడు పని చేస్తున్నాయి.

ఉడాన్ (జఆంఐ) పథకానికి అఅందించిన వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వల్ల 1.3 కోట్ల మంది ప్రజలు విమానంలో ప్రయాణించగలిగారని శ్రీ సింధియా చెప్పారు. 2030 నాటికి భారత్‌లో 42 కోట్లమంది విమానాల్లో ప్రయాణించేలా చేయడం ప్రభుత్వం ప్రయత్నమని ఆయన తెలిపారు.

ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అమలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలా వద్దా అన్న అంశంపై రాష్ట్రాలు, రైతులు స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకోవచ్చు.వాటిల్లే అవకాశం ఉన్న నష్టాలు , ఆర్థిక వనరులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలా వద్దా అన్న అంశంపై నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు కలిగి ఉన్నాయి. రైతులు కూడా తమకు వాటిల్లే అవకాశం ఉన్న నష్టాలు, ఆర్థిక పరిస్థితి ఆధారంగా పథకంలో చేరడానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారు. అయితే, సదరు పంట, పంట ప్రాంతాన్ని సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతం గుర్తించి నోటిఫై చేయాల్సి ఉంటుంది. 2016-17 లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలులోకి వచ్చింది. ఒకటి లేదా అంతకు మించిన పంట కాలంలో 27 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేశాయి. . ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్, అస్సాం, అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒడిశా, పుదుచ్చేరి, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర , తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి.

రైతుల కోసం ఈ పథకం స్వచ్ఛంద పథకంగా అమలు జరుగుతోంది.అయితే, పథకం అమలు చేస్తున్న రాష్ట్రాలలో స్థూల పంట ప్రాంతం (ఉఅం)లో 30%కి పైగా రైతులు, రుణాలు పొందని రైతులు ఈ పథకంలో చేరి పథకానికి ఆమోదం తెలిపారు.

ఈ పథకం కింద స్వచ్ఛందంగా నమోదు చేసుకునేలా రైతులను ప్రోత్సహించడానికి పథకంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది,ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం పట్ల అవగాహన కోసం తగినన్ని నిధులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. 1 అక్టోబర్ 2018 నుంచి అమల్లోకి వచ్చిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం నవరించిన కార్యాచరణ మార్గదర్శకాలు, ఇన్సూరెన్స్ కంపెనీలు సమాచారం, విద్య, సమాచార వ్యాప్తి కార్యక్రమాల నిర్వహణ కోసం సేకరించిన మొత్తం స్థూల ప్రీమియంలో కనీసం 0.5% మొత్తాన్ని బీమా సంస్థలు తప్పనిసరిగా ఖర్చు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

రైతులు, పంచాయతీ రాజ్ సంస్థల సభ్యులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రాలు, బీమా కంపెనీలు, ఆర్థిక సంస్థలు, సాధారణ సేవా కేంద్రాలు అమలు చేస్తున్న కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది.

పథకం పై మరింత అవగాహన కల్పించేందుకు ఖరీఫ్ 2021 పంట కాలం నుంచి 'పంటల బీమా వారం/ సహకారంతో గ్రామ పంచాయతీ ఫసల్ బీమా సప్తా' పేరుతో వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణాత్మక అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పథకం ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం, వాటాదారులకు అవగాహన కల్పించడం, రైతుల మొత్తం నమోదును పెంచడం, గుర్తించబడిన ఆకాంక్ష/గిరిజన జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి పంట బీమా ప్రయోజనాలను పొందడంలో వారికి సహాయం చేయడం లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

అవగాహన కార్యక్రమాలతో పాటు పథకం అమలులో వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ/గ్రామ పంచాయతీ స్థాయిలో ఫసల్ బీమా పాఠశాలలు కూడా నిర్వహిస్తున్నారు.

పథకం పై అవగాహన పెంపొందించడానికి పథకం ముఖ్య లక్షణాలు, ప్రయోజనాలు వివరిస్తూ ప్రముఖ జాతీయ ,స్థానిక వార్తాపత్రికలలో ప్రకటనల ద్వారా ప్రచారం, ప్రాంతీయ / స్థానిక ఛానెల్‌లలో ఆడియో-విజువల్ స్పాట్‌లను ప్రసారం చేయడం, స్థానిక భాషలలోఐఈసి పాత్రల పంపిణీ, వ్యాప్తి ,కిసాన్ / నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ పోర్టల్ ద్వారా సంక్షిప్త సమాచారం పంపడం, రైతులు, పంచాయతీ సభ్యులు, సంబంధిత వర్గాలకు ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ల నిర్వహణ లాంటి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

మేరీ పాలసీ మేరే హాత్ కార్యక్రమం కింద ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతు ఇంటికి బీమా పాలసీ/రసీదులు పంపిణీ ని కూడా నిర్వహించింది. పిఎమ్ఎఫ్‌బివై కింద నమోదు చేసుకున్న రైతులకు గ్రామ పంచాయతీ/గ్రామ స్థాయిలో ప్రత్యేక శిబిరాల ద్వారా పంట బీమా పాలసీ రసీదుల హార్డ్ కాపీలు పంపిణీ చేస్తున్నారు. పథకం అమలులో ఉన్న రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు సంబంధిత బీమా కంపెనీల సహకారంతో గ్రామ పంచాయతీ స్థాయి మెగా పాలసీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

ఈ కార్యక్రమాల ఫలితంగా రైతుల దరఖాస్తుల సంఖ్య 2022-23 మరియు 2021-22 సంవత్సరాల్లో వరుసగా 33.4%, 41% పెరిగింది. ఖరీఫ్ 2022తో పోల్చితే ఖరీఫ్ సీజన్‌లో (నవంబర్ 2023 వరకు) రైతు దరఖాస్తుల సంఖ్య 28.9% పెరిగింది. బీమా చేయబడిన ప్రాంతంలో 24% పెరిగింది. . రాష్ట్రాల వారీగా బీమా చేయబడిన రైతు దరఖాస్తుల సంఖ్య, పథకం పరిధిలోకి వచ్చే విస్తీర్ణం (2021-22, 2022-23)అనుబంధం లో పొందుపరచడం జరిగింది.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం ఇచ్చారు.

సాగు, వనాలపెంపకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:సాగు, వనాల పెంపకం రెండింటినీ సమ్మిళితం చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు సాధించాలని ప్రభుత్వం సంకల్పించింది.

ఇందుకు అనుగుణంగా వనాల పెంపకం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని భూముల సద్వినియోగం, నిరుపయోగ భూములలో వనాల పెంపకం,గ్రామీణ ప్రాంతాలలో ఉత్పాదకత పెంప

దక్షిణ ఢిల్లీలో వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:దక్షిణ ఢిల్లీలోని షాపూర్ జాట్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర విదేశాంగ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించి వివిధ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడి కోసం గత 70-75 ఏళ్లుగా దేశం ఎదురు చూసిందని, అది 2014లో జరిగిందన్నారు. 2014కు ముందు దేనికీ గ్యారంటీ ఉండేది కాదని, నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దొంగతనాలు జరగవన్న గ్యారంటీ ఉందన్నారు. ఆయుష్మాన్ హెల్త్ స్కీమ్ కింద, ప్రధాన మంత్రి మొత్తం కుటుంబానికి రూ .5 లక్షల వరకు ఆరోగ్య హామీ ఇచ్చారని, 55 కోట్లకు పైగా ప్రజలు ఈ పథకం పరిధిలోకి వచ్చారని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ యోజనను ఢిల్లీలో అమలు చేయడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం దీనికి అనుకూలంగా లేదని లేఖి అన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అలా చేయడంలో మనం విజయం సాధిస్తే మన జీవితం కూడా విజయవంత మవుతుంది. భారత ప్రభుత్వం ఇంటింటికీ వెళ్లి వ్యాధులను గుర్తించి , వాటిని అరికట్టేందుకు ఇళ్ల చుట్టూ ఆరోగ్య ఎశిబిరాలు ఏర్పాటు చేస్తోందన్నారు. మోదీ హామీ ఫలాలు అందని వారందరినీ చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మంత్రి తెలిపారు.

గతంలో 44 రకాల పన్నులు ఉండేవని, కానీ ఇప్పుడు ఒకే ఒక్క జీఎస్టీ ఉందని, దాని వల్ల ప్రభుత్వ పన్నుల వసూళ్లు పెరుగుతున్నాయని, దెబ్బతిన్న రోడ్లను సరిచేసి, ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం ద్వారా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెట్టుబడులు పెడుతోందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలని, భారతదేశం పురోగమించాలని, భారతదేశం ముందుకు సాగాలని, మన పిల్లలు మంచి ఆరోగ్యంతో ఉండాలని సంకల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మంచి డాక్టర్లు, ఇంజినీర్లు ఉండాలని, ప్రతిచోటా పరిశుభ్రత ఉండాలని, అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో మనమంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రయత్నం వల్ల మన దేశానికి అంతర్జాతీయ వేదిక పై ఖ్యాతి వచ్చిందని లేఖి అన్నారు.

భారత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను సాకారం చేసేందుకు ఔట్ రీచ్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేందుకు దేశ వ్యాప్తంగా వికసిత భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించారు. నవంబర్ 28న ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వి కె సక్సేనా అర్బన్ ఐ ఇ సి వ్యాన్లను జెండా ఊపి ప్రారంభించారు.

ప్రచారంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఐదు ఐ ఇ సి (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) వ్యాన్లు ఢిల్లీలోని 11 జిల్లాల్లో 600కు పైగా ప్రాంతాల్లో ప్రయాణిస్తున్నాయి. పీఎం స్వనిధి, ముద్రా లోన్స్, స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ పేమెంట్స్ విప్లవం, పీఎం ఇ -బస్ సేవ, ఆయుష్మాన్ భారత్, పి ఎం ఆవాస్ (అర్బన్) పి ఎం ఉజ్వల యోజన వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, సంతృప్తతను సాధించడం ఈ పట్టణ ప్రచారం లక్ష్యం.

పీఎం స్వనిధి క్యాంప్, హెల్త్ క్యాంప్, ఆయుష్మాన్ కార్డ్ క్యాంప్, ఆధార్ అప్డేట్ క్యాంప్, పీఎం ఉజ్వల క్యాంప్ వంటి అప్పటికప్పుడు అందించే సేవలను ప్రచారంలో భాగంగా ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో పట్టణ స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగం వ్యాన్ల ద్వారా నిర్వహిస్తున్నాయి. దేశ రాజధాని ప్రజలు ముఖ్యంగా మహిళలు వికసిత భారత్ సంకల్ప్ యాత్ర లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఆడిట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:బహుళ రాష్ట్ర సహకార సంఘా లలో పాలనను బలోపేతం చేసి, పారదర్శకతను పెంపొందించి, జవాబుదారీతనాన్ని పెంచడం, ఎన్నికల ప్రక్రియను సంస్కరించడం కోసం ప్రస్తుతం అమలులో ఉన్న చట్టానికి అనుబంధంగా ఉంచేం దుకు, 97వ రాజ్యాంగ సవరణలోని అంశాలను పొందుపరిచేందుకు బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు (ఎంఎస్సిఎస్) (సవరణ) చట్టం ఉ నిబంధనలు, 2023ను 03.08.2023 ఉ 04.08.2023న నోటిఫై చేయడం జరిగింది.

బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఆడిట్ ప్రక్రియను బలోపేతం చేసేందుకు దిగువన పేర్కొన్న అంశాలను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందిః

సెంట్రల్ రిజిస్ట్రార్ ఆమోదించిన ఆడిటర్ల ప్యానెల్ నుంచి ఆడిటర్ల ప్యానెల్ నుంచి 500 కోట్ల రూపాయలకన్నా ఎక్కువ టర్నోవర్ / డిపాజిట్లు గల బహుళ-రాష్ట్ర సహకార సంఘాలకు ఏకకాల ఆడిట్ ప్రావిజన్‌ను ప్రవేశపెట్టారు. ఏకకాల ఆడిట్ అన్నది మోసం లేదా అక్రమాలు ఉంటే ముందుగానే గుర్తించేలా చేసి, తక్షణం పరిస్థితిని చక్కదిద్దుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం దిగువన పేర్కొన్న రెండు ప్యానెళ్ళ ఆడిటర్లను 2023-24 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేశారుః

చట్టబద్ధమైన ఆడిట్‌ను నిర్వహించడం కోసం ఐదువందల కోట్ల రూపాయల వరకు వార్షిక టర్నోవర్/ డిపాజిట్ (ఏదైనా) కలిగి ఉన్న బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం ఆడిటర్ల ప్యానెల్

చట్టబద్ధమైన, ఏకకాలిక ఆడిట్‌ను నిర్వహించడం కోసం ఐదువందల కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్/ డిపాజిట్ (ఏదైనా) కలిగి ఉన్న బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం ఆడిటర్ల ప్యానెల్

బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం కేంద్ర ప్రభుత్వం అకౌంటింగ్ ఉ ఆడిటింగ్ ప్రమాణాల ను నిర్ణయించడానికి ఒక నిబంధనను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ సమాచారాన్ని లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబుగా సహకారశాఖ మంత్రి శ్రీ అమిత్ షా వెల్లడించారు.

పీఎం గతి శక్తి 61వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ 61వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్పీజీ) సమావేశం పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) శ్రీమతి సుమితా దావ్రా అధ్యక్షతన జరిగింది. 2023 డిసెంబర్ 1 న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో(తి)పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ (తితి) గుర్తించిన 100 ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు జరుగుతున్న తీరును సమీక్షించింది.

రోడ్డు రవాణా ,రహదారుల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ శాఖ, ఫార్మాస్యూటికల్స్ శాఖ, మత్స్య మంత్రిత్వ శాఖ , సంబంధిత మంత్రిత్వ శాఖలు/లు, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ కు చెందిన దాదాపు 60 మంది అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన ప్రాజెక్టుల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) కార్యదర్శి వివరించారు. వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 39 ప్రాజెక్టులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 36 ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయని, కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1463 డేటా లేయర్‌లను అప్‌లోడ్ చేస్తున్నామని, సాధనాల అభివృద్ధి, సాధించిన విజయాల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి వివరించారు. వంటి పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన కార్యక్రమాల్లో 8 ఉత్తమ విధానాలను గుర్తించి 2023 అక్టోబర్ 13న 'కాంపెండియం ఆఫ్ పీఎం గతిశక్తి' ను ఆవిష్కరించామని తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా క్రమం కింద మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులను పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద వివిధ మంత్రిత్వ శాఖలు గుర్తించాయి రవాణా , ఓడరేవులు, బొగ్గు, ఉక్కు, ఎరువులు మరియు ఆహార ధాన్యాల రంగాలకు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు కల్పించేందుకు 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో వంద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం 75,000 కోట్ల రూపాయలు కేటాయించింది.

పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద సమగ్రమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక కోసం, సమగ్ర అభివృద్ధి సాధించడానికి వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాలు 1300 పైగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాయని ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) తెలిపారు.జౌళి మంత్రిత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన పీఎం మిత్రా పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మెగా ఫుడ్ పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు ,ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ చేపట్టాల్సి ఉంటుందని శ్రీమతి సుమితా దావ్రా పేర్కొన్నారు.

వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల అధికారులు ప్రాజెక్టుల తాజా పరిస్థితిని వివరించారు. పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో మంజూరు చేసిన 8 పీఎం మిత్ర పార్కుల మాపింగ్ ను జౌళి మంత్రిత్వ శాఖ పూర్తి చేసింది. 129 ఫార్మా క్లస్టర్లు మరియు 23 మెడికల్ డివైజ్ క్లస్టర్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఫార్మాస్యూటికల్స్ విభాగం నివేదించింది. భారతదేశంలోని అన్ని శిక్షణా సంస్థలను పశు సంవర్ధక,పాడి పరిశ్రమ శాఖ మ్యాప్ చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించడానికి చేపట్టిన ప్రధాన ప్రాజెక్టుల వివరాలను, పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలను రైల్వే మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అందించాయి. 13 గుర్తించబడిన ప్రాజెక్ట్‌లపై నవీకరణ వివరాలను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అందించింది. బహుళ రవాణా ప్రాజెక్టుల నిర్మాణం, అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్ వినియోగంపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. . ఇతర మంత్రిత్వ శాఖలు/ విభాగాలు తమ సంబంధిత ప్రాజెక్ట్‌లపై తాజా వివరాలు అందించాయి.

ప్రాజెక్ట్‌ల మ్యాపింగ్‌లో సాధించిన గణనీయమైన పురోగతిపై శ్రీమతి సుమితా దావ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను గుర్తించడానికి పీఎం గతిశక్తి పోర్టల్‌ను విస్తృతంగా ఉపయోగించాలని సమావేశంలో నిర్ణయించారు.పీఎం గతిశక్తి కింద గుర్తించబడిన ప్రాజెక్టులు ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించి,, వస్తువులు, సేవల రవాణాను సులభతరం చేయడం, మెరుగైన ఉత్పాదకత సాధించడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి డిమాండ్-ఆధారిత విధానం కోసం పెట్టుబడులను ఆకర్షించడానికి ఉపయోగపడతాయి.

65 జిల్లా మరియు బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లకు విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ఉ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు దేశవ్యాప్తంగా 65 మంది అత్యుత్తమ జిల్లా మరియు బ్లాక్ ఎడ్యుకేషన్ అధికారులకు విద్యా పరిపాలనలో (2020-21 ఉ 2021-22) ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలకు గాను జాతీయ అవార్డును ప్రదానం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపిఏ) ఛాన్సలర్ శ్రీ మహేష్ చంద్ర పంత్; పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ సెక్రటరీ శ్రీ సంజయ్ కుమార్;ఎన్ఐఈపిఏ వైస్ ఛాన్సలర్ ప్రొ. శశికళ వంజరి; మరియు విద్యా మంత్రిత్వ శాఖ ఇతర అధికారులు మరియు ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్) మరియు హెడ్, ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్ఐఈపిఏ ప్రొఫెసర్ కుమార్ సురేష్ ఈ కార్యక్రమం గురించి క్లుప్తంగా వివరణను అందించారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తూ అవార్డులు పొందిన వారందరికీ శ్రీ ప్రధాన్ అభినందనలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను సుసంపన్నం చేయడం పట్ల వారి అభిరుచిని మరియు పాఠశాలల్లో అభ్యాసాన్ని మరింత చైతన్యవంతం చేసేందుకు వినూత్న ప్రయత్నాలను మంత్రి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఉన్న వినూత్న విద్యా కార్యక్రమాలు మరియు ఉత్తమ అభ్యాసాలను భాగస్వామ్యం చేయడానికి మరియు గుర్తించడానికి ఒక వేదికను సృష్టించినందుకుగాను ఎన్ఐఈపిఏని అభినందించారు. ఎన్ఐఈపిఏ అట్టడుగు స్థాయిలో స్ఫూర్తితో ఎన్ఈపి అమలును వేగవంతం చేయడానికి అలాగే పాఠశాల నిర్వాహకుల సామర్థ్యాలను పెంపొందించడానికి కూడా ప్రయత్నాలు చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎన్ఈపి 2020 సారాంశానికి అనుగుణంగా మన అమృత్ పీఠిని ప్రపంచ పౌరులుగా మార్చడానికి అలాగే 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేయడానికి లక్ష్యం మరియు ఉద్దేశ్యంతో కలిసి పనిచేయాలని శ్రీ ప్రధాన్ అందరినీ ప్రోత్సహించారు.

10 మిలియన్ల ఉపాధ్యాయులు మరియు 260 మిలియన్ల మంది విద్యార్థులను కలిగి ఉన్న భారతీయ విద్యా వ్యవస్థ విస్తారతను శ్రీ ప్రధాన్ వివరిస్తూ..ఈ వ్యవస్థలో నాయకత్వం, ఆవిష్కరణ, మంచి అభ్యాసాల పరిచయం మొదలైన వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. విద్యా నిర్వాహకులు మానవ వనరులను నిర్వహించే బాధ్యతను కలిగి ఉన్నందున వారు పోషించే ముఖ్యమైన పాత్రలను ఆయన హైలైట్ చేశారు అలాగే వారి వినూత్న పద్ధతులను విజయవంతంగా అమలు చేయడానికి వారిపై కొన్ని ప్రవర్తనా నియమావళిని విధించుకోవాలని సూచించారు.

ఎన్ఐఈపిఏ జిల్లా మరియు బ్లాక్-స్థాయి విద్యా అధికారుల కోసం విద్యా నిర్వహణలో ఆవిష్కరణలు ఉ మంచి అభ్యాసాలకు జాతీయ అవార్డును ఏర్పాటు చేసింది. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పనితీరును మెరుగుపరచడం కోసం అట్టడుగు స్థాయిలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ పథకం 2014లో ప్రారంభించబడింది. విద్యా పరిపాలన యొక్క క్షేత్ర స్థాయిలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాల సంస్కృతి మరియు పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ఈ కార్యక్రమ లక్ష్యం.

అవార్డుల లక్ష్యాలలో జిల్లా మరియు బ్లాక్ స్థాయిలలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలను డాక్యుమెంట్ చేయడం మరియు వ్యాప్తి చేయడం కూడా ఉన్నాయి. ఎంపికైన అధికారులకు న్యూ ఢిల్లీలో ఎన్ఐఈపిఏ నిర్వహించిన విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలపై రెండు రోజుల జాతీయ కాన్ఫరెన్స్‌తో పాటు జాతీయ అవార్డు ప్రెజెంటేషన్ ఫంక్షన్‌లో అవార్డు/ ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి మరియు వారి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి అభ్యర్థులను ఆహ్వానిస్తారు.

ఆహార ధాన్యాల కొరతను తీర్చడానికి పథకాల కలయిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:దేశంలో ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం కొరతను పరిష్కరించేందుకు ప్రభుత్వం 31.05.2023న పైలట్ ప్రాజెక్ట్‌గా రూపొందించడానికి "సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక" కోసం పథకాన్ని ఆమోదించింది. గోదాములు, కస్టమ్ హైరింగ్ సెంటర్, ప్రాసెసింగ్ యూనిట్లు, సరసమైన ధరల దుకాణాలు మొదలైన వాటితో సహా పీఐసీఎస్ స్థాయిలో వివిధ వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనను ప్లాన్ చేస్తుంది. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్), అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ (ఏఎంఐ), సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ వెంకనైజేషన్ (ఎస్ఎంఏఎం) మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్‌ని ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ వంటి భారత ప్రభుత్వం (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) యొక్క వివిధ ప్రస్తుత పథకాల కలయిక ద్వారా (పీఎంఎఫ్ఎంఈ), ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకేఎస్వై) మరియు హార్టికల్చర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎంఐడీహెచ్) వంటివి ఇందులో ఉన్నాయి.

ప్రణాళికను సజావుగా మరియు ప్రభావవంతంగా అమలు చేయడం కోసం, సహకార మంత్రిత్వ శాఖ ఇంటర్-మినిస్టీరియల్ కమిటీ (ఐఎంసీ)ని ఏర్పాటు చేసింది. ఇది అవసరమైనప్పుడు మరియు కన్వర్జెన్స్ కోసం గుర్తించబడిన పథకాల మార్గదర్శకాలు/అమలు ప్రక్రియ పద్ధతులను సవరించడానికి అధికారం కలిగి ఉంది. జాతీయ స్థాయి సమన్వయ కమిటీ (ఎన్ఎల్సీసీ) కూడా మంత్రిత్వ శాఖ/డిపార్ట్‌మెంట్‌లు, సంబంధిత కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి ప్రణాళిక యొక్క మొత్తం అమలును మరియు అమలు పురోగతిని సమీక్షించడానికి సభ్యులతో ఏర్పాటు చేయబడింది.

ప్రాజెక్ట్ అమలును పర్యవేక్షించడానికి మరియు రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ఉన్న విధానాలు/ కార్యక్రమాలతో ఏకీకరణను నిర్ధారించడానికి, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార అభివృద్ధి కమిటీ (ఎస్సీడీసీ) మరియు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) యూటీలు కూడా ఏర్పాటయ్యాయి.

నాబార్డ్, నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్కాన్స్), సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఐఐ), నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్బీసీసీ) మద్దతుతో నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) వివిధ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది. ప్రస్తుతం, 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోని 13 పీఏసీఎస్‌లలో నిర్మాణం ప్రారంభమైంది. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు మరియు నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి వివిధ జాతీయ స్థాయి సమాఖ్యలు(నాఫెడ్) మరియు నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్సీసీఎఫ్) 1,711 పీఏసీఎస్లను పైలట్ ప్రాజెక్ట్‌లో చేర్చాలని గుర్తించాయి.

అంతేకాకుండా నిల్వ సామర్థ్యం యొక్క పూర్తి సామర్థ్య వినియోగాన్ని నిర్ధారించడానికి సహకార మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం యొక్క), ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ (భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఫుడ్ కార్పొరేషన్ఆఫ్ ఇండియా) మరియు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) మధ్య ఒక అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ప్రాజెక్ట్ కింద ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో కలుస్తున్న పథకాల కింద ప్రయోజనాలను పొందడం ద్వారా, ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు ఆహారధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్‌లు, మార్కెటింగ్ షెడ్‌లు, ఫార్మ్ మెషినరీ బ్యాంకులు, ప్యాకేజింగ్ యూనిట్లు, రైస్ మిల్లులు, పిండి మిల్లులు మొదలైన వాటిని ఏర్పాటు చేయగలదు. ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం వల్ల రైతులకు ఈ క్రింది వాటితో సహా వివిధ ప్రయోజనాలు లభిస్తాయి:

వారు తమ ఉత్పత్తులను ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల లో నిర్మించిన గోడౌన్‌లో నిల్వ చేయగలరు మరియు పంట యొక్క తదుపరి చక్రానికి బ్రిడ్జ్ ఫైనాన్స్ పొందగలరు మరియు వారు ఎంచుకున్న సమయంలో ఉత్పత్తులను విక్రయించగలరు లేదా వారి మొత్తం పంటను కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) వద్ద ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలకు విక్రయించగలరు, ఇది పంటల అమ్మకాల బాధను నివారించేందుకు వీలు కల్పిస్తుంది.

వారు పంచాయతీ/గ్రామ స్థాయిలోనే వివిధ వ్యవసాయ ఇన్‌పుట్‌లు మరియు సేవలను పొందగలుగుతారు.

వ్యాపారాన్ని వైవిధ్యపరచడం ద్వారా రైతులు అదనపు ఆదాయ వనరులను పొందగలుగుతారు.

ఆహార సరఫరా నిర్వహణ గొలుసుతో అనుసంధానం చేయడం ద్వారా, రైతులు తమ మార్కెట్ పరిమాణాన్ని విస్తరించగలుగుతారు మరియు వారి ఉత్పత్తులకు మెరుగైన విలువను పొందగలుగుతారు.

ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో తగినంత ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం వలన పంట కోత అనంతర నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా రైతులు మంచి ధరలను పొందగలుగుతారు.

ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల సేకరణ కేంద్రం మరియు సరసమైన ధరల దుకాణాలు (ఎఫ్పీఎస్)గా పనిచేస్తాయి కాబట్టి, ఆహార ధాన్యాలను సేకరణ కేంద్రాలకు రవాణా చేయడం మరియు నిల్వలను తిరిగి గిడ్డంగుల నుండి ఎఫ్పీఎస్కి రవాణా చేయడం ద్వారా అయ్యే ఖర్చు కూడా ఆదా అవుతుంది.

పైన పేర్కొన్న వాటికి అదనంగా, ఈ ప్రణాళిక దేశవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో సహాయపడుతుంది.

అలాగే, మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్, 2002 ప్రకారం, ఒకే బ్రాండ్ పేరుతో మెరుగైన విత్తనాల సాగు, ఉత్పత్తి మరియు పంపిణీ కోసం ఒక కొత్త భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ (బీబీఎస్ఎస్ఎల్) ఒక గొడుగు సంస్థగా ఏర్పాటు చేయబడింది. ఈ సొసైటీ రైతులకు మెరుగైన విత్తనాల లభ్యతను పెంచుతుంది, పంటల ఉత్పాదకతను పెంచుతుంది మరియు రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. సభ్యత్వం కోసం ఇప్పటి వరకు 8,200 దరఖాస్తులు వచ్చాయి.

ఇంకా, ఆహారధాన్యాల కొరతను తీర్చడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల వివరాలు అనుబంధంగా జతచేయబడ్డాయి.

లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈ విషయాన్ని తెలిపారు.

హనుమకొండ మెటర్నటీ హాస్పిటల్లో అగ్నిప్రమాదం..

వడ్డేపల్లి (ప్రభ న్యూస్) : హనుమకొండ మెటర్నటీ హాస్పిటల్ లో ఇవాళ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక వైద్యులు, సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం స్టోర్ రూమ్ లో యాసిడ్ బాటిల్స్, బ్లీచింగ్ పౌడర్ ఉన్న గదిలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. హాస్పిటల్ ఆవరణలో నల్లటి పువ్వులతో నిండిపోయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.

చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్స్ డీప్ డైవ్ శిక్షణ కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:సైబర్ సురక్షిత్ భారత్ చొరవ కింద సైబర

టీఎన్జీవో సచివాలయ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీల కార్యవర్గాన్ని వెంటనే రద్దు చేయాలి

- స్పెషల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలి

-హౌసింగ్ సొసైటీలో జరిగిన అవకతవకలపై సిపిఐ విచారణ జరిపించాలి

-తెలంగాణ అధికారుల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల సంయుక్త పోరాట సమితి డిమాండ్

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణా రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఏ. రేవంత్ రెడ్డి,ఆయన మంత్రివర్గ సవచర్లకు తెలంగాణ అధికారుల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల సంయుక్త పోరాట సమితి అభినందన తెలిపిం ది.శుక్రవారం సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జేఏసీ చైర్మన్ తిరువ రంగం ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ జి రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజలు ఏ ఆత్మగౌరం కొరకు పోరాడి తెలంగాణను సాధించుకున్నారో ఆ ఆత్మగౌరవానికి భంగం వాటిల్లెల వ్యవహరించిన గత నిరర్థక ప్రభుత్వా న్ని గద్దె దించి మీపై కోటి కోటి ఆశలతో ఆశయాలతో నమ్మకంతో మీకు కట్టబెట్టిన విషయాన్ని మరవకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి మా సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తెగించి అగ్ర భాగాన నిలిచిన తెల ంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ అధికార పెన్షనర్లు తదితర వర్గాల కుటుంబా లను గత దశాబ్దాలుగా అవమాన పాలు చేసి అన్యాయాలకు గురిచేసి నిర్లక్ష్యపరిచిన ఫలితమే 2023 ఎన్నికల్లో గత ప్రభుత్వానికి జరిగిన గుణపాఠం గా గ్రహించాలని పేర్కొన్నారు. ఉద్యోగ వర్గానికి పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు పెన్షన్లు అందేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ, డీఆర్ లను వెంటనే విడుదల చేయాలని, వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే 317 జీవో ప్రకారం సొంత జిల్లాలకు ఉద్యోగులను పంపించాలని, మండల విద్యాధికారి ఉప విద్యాధికా రిని నియమించాలని, ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించాలని ప్రబాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఐదు పర్సెంట్ గత ప్రభుత్వం ఇచ్చిన ఐఆర్ ను 15 శాతంగా పెంచాలని, పిఆర్సి నివేదికను జనవరి వరకు తెప్పించుకొని 50%గా పెట్టింటి ప్రకటించాలని, ఉద్యోగ పెన్షన్ దారులకు వెంటనే నగదు రైత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో జనవరి నుండి అమలు అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న న్యాయపూరిత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం పాలసీ మ్యాటర్లు చర్చించి సందర్భంలో కేవలం గుర్తింపు సంఘాలే కాకుండా తెలంగాణలోని అన్ని రిజిస్టర్డ్ అండ్ రికగ్నైజ్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలను ఆహ్వానించి చర్చించారని కోరారు. దీర్ఘకాలికంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో బిల్లులన్నిటిని వెంటనే మంజూరు చేయాలని గత ప్రభుత్వంతో అంటకాకి ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల ప్రతినిధులుగా చెప్పుకొని వేలకోట్ల అవినీతి అక్రమా లకు పాల్పడిన గచ్చిబౌలి లోని ఉద్యోగుల ఇండ్ల ప్లాట్ల కేటాయింపుల్లోని అక్రమాలపై గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన విచారణలో నిఖిలల అంశాలపై తమరు చొరవ తీసుకొని మొత్తం గచ్చిబౌలి సచివాలయ ఉద్యోగుల ఐదు సొసైటీలను రద్దు చేసి సీనియర్ స్పెషల్ ఆఫీసర్ అధికారిని నిర్మించాలని సిపిఐ విచారణ కొరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని వారు కోరారు. పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు .ఈ సమావేశం లో జేఏసి నేతలు బి.రాంశెట్టి,కే.సంజీవ రెడ్డి,రవ్వ జగదీశ్, గుండం మోహన్ రెడ్డి,వి.సురేష్,కే .ప్రబాకర్,టి.కేశవా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మహువా మొయిత్రాపై వేటు.. లోక్‌సభ నుంచి తొలగింపు

న్యూఢిల్లీ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎంపీ మహువా మొయిత్రా అనైతిక ప్రవర్తనకు పాల్పడిందని, పార్లమెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గుర్తు తెలియని వ్యక్తులతో షేర్ చేసుకున్నదని, అందుకు ఆమెను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఇవాళ లోక్‌సభలో చర్చ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాను కోరారు. ఈ అంశంపై ఓటింగ్ చేపట్టిన స్పీకర్ బిర్లా.. ఎంపీ మహువాను హౌజ్ నుంచి తొలగిస్తూ తీర్మానం చేశారు. ఆ తర్వాత లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. పార్లమెంట్‌లో ప్రశ్నలు వేసేందుకు ఓ వ్యాపారవేత్త నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఎంపీ మహువాపై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఆ కేసులో ఎథిక్స్ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఇవాళ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ రిపోర్టుపై చర్చ జరిగింది. ఆ తర్వాత మహువాను తొలగిస్తూ తీర్మానం చేశారు. తీర్మానానికి ఓకే చెప్పడంతో.. ప్రతిపక్షాలు ఇవాళ సభ నుంచి వాకౌట్ చేపట్టాయి. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే .. ఎంపీ మహువాపై చేసిన ఫిర్యాదు ఆధారంగా ఆమెపై ఎథిక్స్ కమిటీ విచారణ చేపట్టింది.

పొంగులేటి శీనన్న అభిమానుల పాదయాత్ర

ఖమ్మం, డిసెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటలకు పొంగులేటి శ్రీనన్న అభిమానుల పాదయాత్ర పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత మెజార్టీతో గెలిచి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేయడం జరుగుతుందనీ అభిమానులందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యథాతథంగా కీలక వడ్డీ రేట్లు : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముంబై డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. శుక్రవారం జరిగిన మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో రేపో రేటుని యథాతథంగా ఉంచుతున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. అయితే ఆర్‌బీఐ పాలసీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకుండా స్థిరంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి కావడం గమనార్హం. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ చెబుతున్నారు. అందుకే కీలక వడ్డీ రేట్లను 6.5 శాతం దగ్గరే ఉంచాలన్న ప్రతిపాదనకు మానిటరీ పాలసీ కమిటీ ఏక గ్రీవంగా అంగీకారం తెలిపిందని చెప్పారు. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 6.25 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు, బ్యాంకు రేటును 6.75 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకోవడానికి సమయం పట్టనుంది. ఓ వైపు అప్పులు పెరగడం, మరోవైపు భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కాస్త బలహీనంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క రోజే 9 మంది నవజాత శిశువులు మృతి.. అధికారులు దర్యాప్తు

కోల్‌కతా, డిసెంబర్ 8: ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క రోజే 9 మంది నవజాత శిశువులు మరణించారు. రెండేళ్ల వయసున్న చిన్నారి కూడా చనిపోయింది. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గత 24 గంటల్లో ముర్షిదాబాద్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో 9 మంది నవజాత శిశువులు మరణించారు. రెండేళ్ల చిన్నారి కూడా చనిపోవడం కలకలం రేపింది. అయితే పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే గుండె సంబంధ వ్యాధులు, తక్కువ బరువుతో నవజాత శిశువులు చనిపోయినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

కాగా, చాలా మంది శిశువులు 500 గ్రాములు లేదా 600 గ్రాముల తక్కువ బరువుతో పుట్టారని, వారంతా ఇతర ఆసుపత్రుల నుంచి చాలా ఆలస్యంగా ఇక్కడ అడ్మిట్ అయ్యారని మెడికల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కమ్ వైస్ ప్రిన్సిపల్ అమిత్ కుమార్ దాహా తెలిపారు.

మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హైదరాబాద్ డిసెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు, కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రధాన ఆశయమని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టీ సాయి చౌదరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకొందని, అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందిందని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సూరారం లోని రాజీవ్ స్వగృహ కాలనీ ఎందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ట్రస్టీ సాయి చౌదరి మాట్లాడుతూ చట్టం ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ అంటే అంశాల అధ్యయనము ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతం చేయడం లోను మరియు రాజ్యాంగ అమలు ద్వారా ప్రాథమిక హక్కుల అవగాహనను వివిధ దశలలో విస్తృతపరచడంలోనూ, ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేయడంలోనూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి అమోఘమని ఆ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళు లర్పిస్తూ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొన్న స్వచ్ఛంద రక్తదాతలు అందరిని పేరుపేరునా మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ సాయి చౌదరి అభినందించారు.

ఏఐసీటీఈ 2024-2027 విద్యా సంవత్సరానికి ఆమోద ప్రక్రియ హ్యాండ్‌బుక్‌ను విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) చైర్మన్, ప్రొఫెసర్ టి.జి. వైస్ చైర్మన్ డాక్టర్ అభయ్ జేరే మరియు మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్‌తో కలిసి సీతారాం 2024-2027 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ ఆమోద ప్రక్రియ హ్యాండ్‌బుక్‌ను ఈరోజు న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లోని వీ ఐ బీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రారంభించారు. అదనపు డైరెక్టర్ జనరల్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, శ్రీమతి. షమీమా సిద్ధిఖీ ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రొఫెసర్ సీతారాం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఏఐసీటీఈ రాబోయే మూడేళ్లకు వర్తించే ఆమోద ప్రక్రియ హ్యాండ్‌బుక్‌తో ముందుకు వచ్చిందని సమాచారం. టెక్నికల్ మరియు మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు/కోర్సులను అమలు చేయడానికి కౌన్సిల్ నుండి అనుమతిని కోరుతున్నప్పుడు సంస్థలు అనుసరించాల్సిన ప్రక్రియలను హ్యాండ్‌బుక్ వివరిస్తుంది. ప్రొ. సీతారాం విద్యా నాణ్యత, విధానాల్లో సరళత మరియు అమలులో పారదర్శకతపై ప్రాథమిక దృష్టితో ఆమోద ప్రక్రియ హ్యాండ్‌బుక్‌లో ఈ సంవత్సరం పొందుపరచబడిన సవరణలు మరియు నిబంధనలను కూడా హైలైట్ చేశారు.

వివిధ వాటాదారులు మరియు నిపుణుల నుండి అభిప్రాయాలు మరియు సూచనలు/ఫీడ్‌బ్యాక్‌లను కోరేందుకు ఏఐసీటీఈ మొదటిసారిగా కొత్త ఆమోద ప్రక్రియ హ్యాండ్‌బుక్ ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో పోస్ట్ చేసింది. వివిధ వాటాదారుల నుండి 600 కంటే ఎక్కువ సూచనలు మరియు వ్యాఖ్యలు స్వీకరించబడ్డాయి, వీటిని నిపుణుల కమిటీ మూల్యాంకనం చేసి తుది డ్రాఫ్ట్‌లో అనేక సూచనలు పొందుపరచబడ్డాయి.

బాగా పని చేస్తున్న సంస్థలకు 3 సంవత్సరాల వరకు ఆమోదం పొడిగింపు కొరకు నిబంధన.

ఇప్పటికే మంచి పనితీరు కనబరుస్తున్న సంస్థలు అందించే కోర్సులు/ప్రోగ్రామ్‌ల కోసం తీసుకునే గరిష్ట పరిమితి సడలించబడింది. అయితే, ఇన్‌స్టిట్యూషన్‌లు తీసుకోవడానికి ముందు నాణ్యమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు అర్హత కలిగిన అధ్యాపకులను ప్రదర్శించాలి.

అనుబంధ విశ్వవిద్యాలయం/రాష్ట్ర/ యూ టి ప్రభుత్వం నుండి భూమి పత్రాలు మరియు ఎన్ ఓ సి యొక్క అవసరానికి సంబంధించిన సమ్మతి తగ్గింపు.

ఇప్పటికే బాగా పనిచేస్తున్న సంస్థల ఆఫ్-క్యాంపస్ కోసం అనుబంధ విశ్వవిద్యాలయాల అధికార పరిధిలో అనుమతి ని ప్రవేశపెట్టింది.

సాంకేతిక మరియు నిర్వహణ విద్యలో సమన్వయ అభివృద్ధిని నిర్ధారించడానికి కంప్యూటర్ అప్లికేషన్స్ (ఉదా. బీ సీ ఏ) మరియు మేనేజ్‌మెంట్ (ఉదా. బీ బీ ఏ/బీ ఎం ఎస్) అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు/కోర్సులు ఏఐసీటీఈ గొడుగు కిందకు తీసుకురాబడ్డాయి.

డిప్లొమా/డిగ్రీ/పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో వారి విద్యా అర్హతలు/స్కిల్‌సెట్‌లను ఫ్లెక్సిబుల్ మోడ్ (ట్రైమింగ్స్) ద్వారా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఉపాధి/పనిచేసే నిపుణులకు నిబంధన.సౌకర్యాల అప్‌గ్రేడేషన్/పునరుద్ధరణ కోసం చూస్తున్న సంస్థలకు హైబర్నేషన్ సదుపాయం.ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఓ డీ ఎల్)/ఆన్‌లైన్ లెర్నింగ్ (ఓ ఎల్) కోసం ఆమోద ప్రక్రియపై మరింత స్పష్టత అన్ని ఏఐసీటీఈ-ఆమోదిత సంస్థలు ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు మరియు మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా నైపుణ్యం (వృత్తి కోర్సుల ద్వారా) కోసం డిఫాల్ట్ ఆమోదాన్ని కలిగి ఉంటాయి.

ఏఐసీటీఈ ఆమోదించిన సంస్థలు/విశ్వవిద్యాలయాలకు వర్తించే నిబంధనలు మరియు అవసరాలను ఉల్లంఘించినందుకు సవరించిన శిక్షా చర్య నిబంధనలు.

ఇండోవేషన్ ప్రోగ్రామ్ ద్వారా మరియు వారి క్యాంపస్‌లలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ ఐ సీ)ని స్థాపించడం ద్వారా ఇన్నోవేషన్ కు భారీ ప్రాధాన్యతనిస్తుంది.

బీ సీ ఏ మరియు బీ బీ ఏ/బీ ఎం ఎస్ కోర్సులను అందించే సంస్థలకు ఏఐసీటీఈ ఆమోదం యొక్క కొత్త నిబంధన మోడల్ పాఠ్యాంశాల ద్వారా మెరుగైన నాణ్యతను, ప్రగతి, సాక్షం, స్వనత్ వంటి స్కాలర్‌షిప్ పథకాలకు అర్హతను, ఏ టీ ఏ ఎల్ అకాడమీ ద్వారా ఎఫ్ డీ పీ లలో ఫ్యాకల్టీ భాగస్వామ్యం, నాణ్యత మెరుగుదల కార్యక్రమం, రీసెర్చ్ ప్రోగ్రాం ద్వారా అందించబడుతుంది. అధ్యాపకులకు నిధులు సమకూర్చే పథకం, విద్యార్థులకు ఇన్నోవేషన్ సెల్ కార్యకలాపాలు, అన్ని సాంకేతిక పుస్తకాలకు ఉచిత ప్రవేశం, స్టూడెంట్స్ అసెస్‌మెంట్ పోర్టల్ (పరఖ్), ??ఏఐసీటీఈ యొక్క ఇంటర్న్‌షిప్ మరియు ప్లేస్‌మెంట్ పోర్టల్ ద్వారా విద్యార్థులకు ప్లేస్‌మెంట్ మరియు ఇంటర్న్‌షిప్ సౌకర్యాలు.

2047 నాటికి భారతదేశాన్ని సాంకేతిక కేంద్రంగా మార్చడానికి దేశంలో సంపూర్ణమైన, గుణాత్మకమైన, సమగ్రమైన మరియు విద్య అందుబాటు ను ప్రోత్సహించడానికి ఏఐసీటీఈ కట్టుబడి ఉంది. ఏఐసీటీఈ దాని విభిన్న వాటాదారుల అవసరాలను తీర్చడానికి ఒక గురువు, పరిష్కర్త మరియు సశక్తకారుడు.

వాతావరణ విపత్తు ఘటనల గురించి ప్రభావ ఆధారిత ముందస్తు హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 8: వివిధ వాతావరణ విపత్తు ఘటనల గురించి ప్రభావ ఆధారిత ముందస్తు హెచ్చరిక సేవలలో భాగం, భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రాణ హాని, గాయాలు, ఇతర ఆరోగ్య ప్రభావాలు, ఆస్తుల నష్టం, జీనోపాధి, సేవల నష్టం వంటివి కలిగించే వడగాడ్పులు సహా ప్రమాదకర పదమూడు వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా సిద్ధమయ్యేందుకు భారత వాతావరణ ప్రమాదాలు, దుర్బలత అట్లాస్‌ను తయారు చేసింది. ఈ వెబ్ అట్లాస్ భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) పరికరాలను ఉపయోగించి చూసేందుకు వీలుగా, ఐఎండి, పూణె వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు

ఈ అట్లాసు ఏడాది పొడవునా నెలలవారీగా ప్రమాదకర ఘటనలు, దుర్బలత ఎదుర్కొననున్న జిల్లాల మ్యాప్‌ను కేలండర్ రూపంలో అందిస్తుంది. ఈ విపత్తు మ్యాపులను వాతావరణ డాటా, జనగణన డాటా, గృహనిర్మాణ సాంద్రతను, భిన్న గణాంక, గణిత పద్ధతులను ఉపయోగించి వేసిన అంచనాల ఆధారంగా తయారు చేస్తారు. మరణాలు, ఇతర నష్టాలపరంగా ప్రాణనష్టం కలిగించే వాతావరణ విపత్కర సంఘటనలను సూచించడం కోసం ఐఎండి వార్షికంగా ప్రచురించే వార్షిక విపత్తు వాతావరణ నివేదికలలోని విపత్తుల ఆధారంగా వాతావరణ దుర్బలత మ్యాపులను తయారు చేస్తారు.

ఇటువంటి విపత్తులో వ్యవసాయ కూలీలు, తీరప్రాంతంలో నివసించే వారు, దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఎక్కువగా బహిర్గత ప్రదేశాలలో పని చేసేవారే బాధితులు ఉన్నారు. ఈ పదమూడు వాతావరణ ప్రమాదాలలో పదకొండు ఘటనల కోసం సాధారణీకరించిన దుర్బలత్వ సూచిక ఆధారంగా వివిధ వర్గాల దుర్బలత్వ ప్రమాణాలలో ప్రమాదకర వాతావరణ ఘటనల వల్ల ప్రభావితమైన ప్రజలు, జిల్లాల శాతాన్ని తయారు చేశారు. వడగాడ్పులు (ష్టవజీబి లిజీలవబ) కోసం తయారు చేసిన దుర్బలత్వ అట్లాస్ - 13% జిల్లాలను, 15% జనాభా ఒకమాదిరి నుంచి అత్యంతగా ప్రభావితమయ్యే వారు 4% జిల్లాలు, 7%జనాభాగా ఉన్నారు. రాజస్థాన్ (15 జిల్లాలు), ఆంధ్రప్రదేశ్ (13 జిల్లాలు) వడగాడ్పుల తాకిడి ప్రభావాన్ని అత్యధికంగా ఎదుర్కొననున్నారు.

పర్యవేక్షణను మెరుగుపరిచి, ముందస్తు హెచ్చరికలు చేసేందుకు ఐఎండి చేపట్టిన వివిధ చర్యలు ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు తోడ్పడ్డాయి. వేడిగాడ్పులు వంటివాటి గురించి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, అటువంటి సందర్భాలలో తీసుకోవలసిన చర్యల గురించి సలహాలను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ), స్థానిక ఆరోగ్య విభాగాల సమన్వయంతో ఐఎండి ఉష్ణ కార్యాచరణ ప్రణాళికలు (హెచ్ఎపి) ను ప్రారంభించింది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉష్ణ పరిస్థితులు ఏర్పడే 23 రాష్ట్రాలలో ప్రస్తుతం హెచ్ఎపిలను అమలు చేస్తున్నారు. హీట్ వేవ్ బులిటెనన్‌ను ప్రతిరోజూ ఐఎస్‌టి 1600 గంటలకు జారీ చేస్తూ రానున్న ఐదు రోజులకు వాతావరణ సూచనలను, హెచ్చరికలను చేస్తారు. ఒక ప్రాంతంలో ఉండనున్న హీట్ వేవ్ ప్రభావాన్ని రంగుల కోడ్ (ఆకుపచ్చ, పసుపు, ఆరెంజ్, ఎరుపు)లో చూపడమే కాక, ఎన్‌డిఎంఎ మార్గదర్శకాల ప్రకారం నిర్దిష్ట ప్రభావాన్ని లిఖితపూర్వకంగా వర్ణిస్తారు. జిల్లా స్థాయిలోని వాతావరణ కేంద్రాలు/ ప్రాంతీయ వాతావరణ కేంద్రాలు బులిటెన్లు జారీ చేస్తాయి.

ప్రస్తుతమున్న వార్తా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఇమెయిల్ సేవలకు అదనంగా తన ముందస్తు సూచనలు, హెచ్చరిక సేవలను అందించేందుకు ఐఎండి వివిధ నూతన వేదికలను, వ్యూహాలను ప్రవేశపెట్టింది. ఐఎండి ప్రస్తుతం హీట్‌వేవ్ సమాచారాన్ని భాగస్వాములందరూ తేలికగా అర్థం చేసుకునేందుకు రోజువారీ, వారాంతపు వీడియో సందేశాల రూపంలో అందిస్తోంది. హెచ్చరిక సందేశాలు ఎక్కువమందిని చేరేలా చూసేందుకు యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇనస్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోంది. ఉష్ణపరిస్థితి హెచ్చరిక సేవలపై జిల్లాల వారీ, స్థానికీకరించిన సమాచారాన్ని అందించేందుకు అంకితమైన రాష్ట్ర వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు. ఆరోగ్య రంగం తదితర రంగాల నిర్దిష్ట రంగాలకు ఉష్ణపరిస్థితులకు సంబంధించిన బులిటెనన్లను తయారు చేస్తున్నారు. ఆ రంగం రోగవాహక వ్యాధుల వ్యాప్తి చెందేందుకు సిద్ధం కావడం కోసం, ఉత్పాదకత నష్టాన్ని నివారించేందుకు అవసరమైన సహాయక చర్యల కోసం వ్యవసాయ రంగానికి సంబంధించిన బులిటెన్లను కూడా తయారు చేస్తున్నారు.

ఉష్ణ కార్యాచరణ ప్రణాళిక అమలు, దాని ప్రభావవంతమైన పర్యవేక్షణ అన్నవి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.

ఈ సమాచారాన్ని కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రి శ్రీ కిరణ్ రిజిజూ బుధవారం లోక్‌సభకు సమర్పించిన లిఖితపూర్వక జవాబు ద్వారా వెల్లడించారు.

బీజేపీ కక్షసాధింపు రాజకీయాలు... మహువ మొయిత్రపై వేటును ఖండించిన దీదీ

కోల్‌కతా, డిసెంబర్ 8: డబ్బు తీసుకుని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారనే ఆరోపణలపై టీఎంసీ ఎంపీ మహువ మొయిత్రను లోక్‌సభ నుంచి బహిష్కరించడం పట్ల పశ్చిమ బెంగాల్ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు.

తమ పార్టీ సహచరి మహువ మొయిత్రపై వేటు వేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. బహిష్కృత ఎంపీకి పార్టీ బాసటగా నిలుస్తుందని భరోసా ఇచ్చిన దీదీ బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

తమ పార్టీ ఎంపీని బహిష్కరించాలని ఎథిక్స్ కమిటీ నివేదిక ఇచ్చిన అనంతరం మహువ మొయిత్రకు సభలో మాట్లాడే అవకాశం కల్పించకపోవడం దారుణమని అన్నారు. వివరణ ఇచ్చేందుకు ఎంపీకి అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన తీరును తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

పార్టీ ఆమెకు పూర్తిగా అండగా ఉంటుందని, ఆమెకు న్యాయం జరగాలని తాము కోరుకున్నా ప్రభుత్వం ఎలాంటి అవకాశం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇది బీజేపీ కక్షసాధింపు రాజకీయాలకు అద్దం పడుతోందని దీదీ పేర్కొన్నారు.

ఇది పార్లమెంట్ చరిత్రలో విషాదకర రోజని దీదీ అన్నారు. మొయిత్రను బహిష్కరిస్తూ లోక్‌సభ నిర్ణయం రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడవడమేనని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో తమకూ మూడింట రెండు వంతుల మెజారిటీ ఉందని, ఎవరినైనా తక్షణమే బహిష్కరించే అవకాశం ఉందని, కానీ తాము ఇలాగే చేయాలా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలకు కేవలం రెండు, మూడు నెలల సమయం మాత్రమే ఉండగా ఇలాంటి ఘటన దురదృష్టకరమని, తాము అంగీకరించబోమని దీదీ స్పష్టం చేశారు.

సముద్ర అన్వేషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:లఖ్‌నవూలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, "బయోలాజికల్ ఇవాల్యుయేషన్స్, డిస్కవరీ ఆఫ్ నావెల్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఫ్ కో-ఆర్డినేషన్ ఆఫ్ ప్రోగ్రాం - డ్రగ్ ఫ్రమ్ సీ" పేరిట ఒక ప్రాజెక్ట్‌ను చేపట్టింది. కేంద్ర భూ శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎస్) ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చింది. సీఎస్ఐఆర్-సీడీఆర్ఐ ప్రాజెక్టు 2020లో పూర్తయింది. క్యాన్సర్ నిరోధక, నరాల వ్యాధుల నిరోధక, కణితి నిరోధక, బాక్టీరియా వ్యాధుల నిరోధక కార్యకలాపాల కోసం 2,654 సమ్మేళనాలను శాస్త్రవేత్తలు పరీక్షించారు, జీపీసీఆర్ సవరణల కోసం క్రోడీకరించారు.

సీఎస్ఐఆర్-సీడీఆర్ఐ, ప్రస్తుతం, ఔషధ విభాగం నిధుల మద్దతుతో "సెంటర్ ఫర్ మెరైన్ థెరపూటిక్స్"పై ఒక ప్రాజెక్టును చేపట్టింది. ఎంవోఈఎస్ ఆధ్వర్యంలో పని చేసే, చెన్నైలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ' (ఎన్ఐవోటీ), లుటిన్ వంటి ఆరోగ్య నిర్వహణ ఉప పోషకాలను ఉత

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షల వెల్లువ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్ కు శుబయకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, ఆలయ ఉద్యోగ సంఘం నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసంలో తనను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజన్న ఆలయ అర్చకుల స్వాములు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేదమంత్రాలతో ఆశీర్వదించి, పూలమాల వేసి, శేష వస్త్రం కప్పి సన్మానించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు..

ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్ కు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, జగిత్యాల డిఎస్పి వెంకటస్వామి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ డిఎస్పి కత్రోజు నాగేంద్ర చారి, వేములవాడ రూరల్ సిఐ కృష్ణకుమార్, వేములవాడ టౌన్ సిఐ కరుణాకర్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

పలువురి అధికారుల శుభాకాంక్షలు..

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు జిల్లా జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ మదన్‌రాజన్న సిరిసిల్ల జిల్లా మైనింగ్ ఏడి సైదులు, ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ రేగులపాటి మహేష్ రావు, పుష్ప గుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

పది విద్యార్థులు తప్పులుంటే సవరించుకోండి..

అమరావతి, డిసెంబర్ 8: ఏపీలోని పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం కీలక సూచన చేసింది. వచ్చే యేడాది జరుగనున్న పది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ పేర్లు, ఇతరత్రా వివరాల్లో ఏమైనా తప్పులుంటే సవరించుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపింది. విద్యార్థులు ఈ నెల 16 నుంచి 20 వరకు వివరాలు మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఒక ప్రకటలో తెలిపారు.

బోర్డుకు సమర్పించిన విద్యార్థుల దరఖాస్తుల్లో వివరాలు తప్పుగా ఉంటే సరి చేయాలని సూచించారు. విద్యార్థి, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫొటో, సంతకం, మొదటి, రెండో భాష సబ్జెక్టు వివరాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. ఆలస్యరుసుము రూ.200తో పరీక్ష ఫీజు గడువు రేపటితో ముగియనుంది.

రూ.500 ఆలస్యరుసుముతో ఈ నెల 10 నుంచి 14 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీనిపై దృష్టి సారించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగింపు ఉండదని దేవానందరెడ్డి స్పష్టంచేశారు. పరీక్ష ఫీజు చెల్లించే విద్యార్థుల వయసు 2023 ఆగష్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు.

రైళ్లలో పరిశుభ్రతను పాటించేందుకు, ప్రయాణికులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు పలు చర్యలు తీసుకున్న భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:రైలు బోగీలు పరిశుభ్రంగా ఉంచేందుకు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్‌న అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ) నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా,ప్రయాణికులకు నాణ్యమైన,మంచి ఆహారాన్ని అందించేందుకు భారతీయ రైల్వే అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది. దీని ప్రకారం భారతీయ రైల్వే రైళ్లలో పరిశుభ్రత పాటించేందుకు , క్యాటరింగ్ సేవలలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చేందుకు తీసుకున్న చర్యలు కింది విధంగా ఉన్నాయి. అవి.

–రైళ్లనుంచి మానవ వ్యర్థాలు నేరుగా ట్రాక్‌ల పక్కన విడుదల కాకుండా, ప్రయాణికుల ప్రతి కోచ్‌లో బయోటాయిలెట్‌ను ఏర్పాటు.

–రైలు కోచ్‌లను , టాయిలెట్‌లను యాంత్ర పరికరాలతో పరిశుభ్రం చేయడం.

–ఎంపిక చేసిన దూరప్రాంత మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని కోచ్‌లలో టాయిలెట్‌లను శుభ్రంగా ఉంచేందుకు, కిటికీల వద్ద, తలుపుల వద్ద శుభ్రంచేసేందుకు, కంపార్టమెంట్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు రైలులోనే హౌస్ కీపింగ్ సేవలు అందుబాటులో ఉంచడం.

–పరిశుభ్రమైన ట్రైన్ స్టేషన్ (సిటిఎస్) పథకం కింద, ఎంపికచేసిన రైళ్లకు యంత్రాల ద్వారా క్లీనింగ్ సేవలు అందించడం. ఎంపిక చేసిన రైల్వే స్టేషన్లలో ఈ రైళ్లు ఆగినపుడు మార్గ మధ్యంలో వీటిలో క్లీనింగ్ సేవలు చేపట్టడం.

–స్వచ్ఛభారత్ అభియాన్ కింద, ప్రత్యేక పరిశుభ్రతా ప్రచారం క్రమం తప్పకుండా నిర్వహించి పరిశుభ్రతా లక్ష్యాలను చేరుకోవడం, రైల్వే స్టేషన్లు, రైళ్లలో మెరుగైన పరిశుభ్రతను సాధించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం, అత్యాధునాతన యంత్ర పరికరాల సాయంతో టాయిలెట్లు, వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం.

–బేస్ కిచెన్, కిచెన్‌యూనిట్ల స్థాయి పెంపు.

–బేస్ కిచెన్, కిచెన్ యూనిట్లలో ఆహార పదార్థాల తయారీని నిరంతరం పర్యవేక్షించేందుకు , వాటి స్థాయి పెంచేందుకు సిసిటివి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు. ఎప్పటికప్పుడు రైల్వే అధికారులు , ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం. ఆన్ బోర్డ్ ఐఆర్‌సిటిసి సూపర్‌వైజర్లను రైలులో ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టడం జరుగుతోంది.

– రైళ్లలో కేటరింగ్ సేవలను మెరుగుపరిచేందుకు , ఐఆర్‌సిటిసి, మెనూ విషయంలో ప్రయాణికులకు వెసులుబాటు కల్పించి, స్థానిక రుచులకు అనుగుణంగా ప్రయాణికులు ఎంపికచేసుకున్న వంటకాలను అందిస్తోంది. డయాబిటిక్ పేషెంట్లు, చిన్న పిల్లలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తగినట్టుగా ఆహారాన్ని అందించడంతోపాటు , పోషకాలతో కూడిన చిరుధాన్యాల వంటకాలు అందిస్తోంది.

–ఫుడ్ పాకెట్లపై క్యుఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టడం జరిగింది. దీనివల్ల ఇది తయారైన కిచెన్ పేరు, పాకింగ్ తేది వంటివి ఇందులో ఉంటాయి.

– ప్యాంట్రీకార్‌లో పరిశుభ్రత,కిచెన్ యూనిట్లలో పరిశుభ్రత, కస్టమర్ల సంతృప్తి వంటి విషయాలపై తృతీయ పక్షం చేత ఆడిట్ నిర్వహింపచేస్తారు.

– ఫుడ్ సేఫ్టీ నియమావళిని పాటించేందుకు, ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్‌న అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ) సర్టిఫికేషన్‌ను నిఆర్దేశిత ఫుడ్‌సేఫ్టీ అధికారులలనుంచి ప్రతి క్యాటరింగ్ విభాగం పొందడం తప్పనిసరిచేస్తూ నిబంధనల రూపకల్పన,

– ప్రత్యేక రైల్ మదద్‌పోర్టల్‌ను రూపొందించి, దానిద్వారా ప్రయాణికుల ఫిర్యాదులు, సూచనలు, సలహాలను ప్రాధాన్యత ప్రాతిపదికన స్వీకరించేందుకు ఏర్పాటు. ట్విట్టర్ హ్యాండిల్ ఎట్ ద రేట్ ఐఆర్ క్యాటరింగ్ సిపిగ్రామ్స్ ద్వారా, ఈమెయిల్ ద్వారా, ఎస్.ఎం.ఎస్‌ల ద్వారా అందుకునే ఫిర్యాదులపై వెంటనే స్పందించడం.

13. టాయిలెట్లు, వాష్‌రూమ్‌ల విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం, ఆకస్మిక తనిఖీల నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యతా పర్యవేక్షణకు చర్యలు తీసుకోవడం, ఆఫీసర్లు, సూపర్‌వైజర్ల స్థాయిలో తనిఖీలు నిర్వహించి లోపాలు ఉన్నచోట తగినచర్యలు తీసుకోవడం చేస్తున్నారు.

ఈ సమాచారాన్ని, రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శాఖమంత్రి, శ్రీ అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి కరాటే పోటీలకు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని

కరీంనగర్, డిసెంబర్ 8:(నేటి నిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని శ్రీ చైతన్య స్కూల్ పాఠశాలకు చెందిన స్వస్తిక 6వ తరగతి చదువుతన్న , ఇటీవల ఎస్. జి. ఎఫ్. తెలంగాణ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో జరిగిన నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14. అండర్ బాలికల విభాగంలో కరాటే రాష్ట్రస్థాయి పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ రాష్ట్రస్థాయి జరిగే 67వ ఎన్. జి. ఎఫ్. జాతీయస్థాయి చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల, ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి తెలిపారు.

ఈనెల 16,17 నుంచి ఢిల్లీలో జరిగే అండర్-14 విభాగం 67వ ఎస్. జి. ఎఫ్. జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలలో స్వస్తిక పాల్గొంటుందని ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. జాతీయస్థాయి స్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థినికి శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఏజీఎం ముద్ర కోలా రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్ , ప్రిన్సిపాల్ కృష్ణవేణి, జోనల్ పి.టి బి. శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రామాంజనేయ రెడ్డి, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, పి.ఇ.టి ఎం. సతీష్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్‌కు చంద్రబాబునాయుడు మరో లేఖ

అమరావతి డిసెంబర్ (ఎక్స్ ప్రెస్ న్యూస్) : ఎన్నికల కమిషన్‌కు టీడీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరో లేఖ రాశారు. రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా నమోదైన దొంగ ఓట్ల వివరాలతో లేఖ రాసినట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు పంపించారు. రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీని చంద్రబాబు కోరారు. ఎలక్టోరల్ మాన్యువల్ 2023 ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు జరగడం లేదని తెలిపారు. మాన్యువల్ ప్రకారం జనాభా పరమైన సారూప్య ఎంపికలు, ఫోటో గ్రాఫిక్ సారూప్య ఎంపికలు పరిశీలించి డబుల్ ఎంట్రీలను తొలగించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అనేక నియోజకవర్గాలలో ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు ఉన్నాయని తెలుగుదేశం అధినేత స్పష్టం చేశారు.

"ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు గుర్తించిన మరణాల సమాచారం, రాష్ట్ర డేటా బేస్‌లోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్ సమాచారం మేరకు ఈఆర్‌ఓలు మరణించిన వారి ఓట్లు తొలగించాలి. కానీ, దురదృష్టవ శాత్తు డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఇప్పటికీ మరణించిన వారి ఓట్లు దర్శనమిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ ? 1960 ప్రకారం ఓట్లను ఇంటి నంబర్ల ప్రకారం క్రమంగా ఉండేలా చూడాల్సి ఉన్నా... నేటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అర్హత లేని వారికి ఫామ్ ? 6 ద్వారా ఆన్‌లైన్ లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారు.అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టానుసారం ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. వీటిపై తెదేపా లేవనెత్తిన అభ్యంతరాలపై నేటికీ దృష్టి పెట్టలేదు. నేరుగా గానీ, ఆన్‌లైన్‌లో గానీ ఫామ్-7 ధరఖాస్తులను స్వీకరించరాదు. ఓటుపై అభ్యంతరం లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు ఖచ్చితంగా ఆధారాలు చూపించాలి."కొన్ని నియోజకవర్గాలలో ఎటువంటి విచారణ చేయకుండా తెల్ల పేపర్‌పై పేర్లు రాసిస్తే ఓట్లను తొలగిస్తున్నారు. నేటికి ఈఆర్‌ఓలు ఓటర్లకు నోటీసులు జారీ చేస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారు

ఆపరేషన్ "నన్నే ఫరిస్తే' కింద నవంబర్‌లో 520 మంది పిల్లలను తిరిగి ఏకీకరణ చేసిన ఆర్పీఎఫ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) రైల్వే ఆస్తులు, ప్రయాణీకులుండే ప్రాంతాలను పరిరక్షించి, ప్రయాణీకుల శ్రేయస్సును చూసుకోవడంలో దాని తిరుగులేని నిబద్ధతను చాటింది. ప్రయాణీకులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం కోసం ఈ దళం 24 గంటలూ పని చేస్తోంది.

నవంబర్ 2023లో, ఆర్పీఎఫ్ ప్రయాణీకుల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించడం కొనసాగించింది, అదే సమయంలో భారతీయ రైల్వే తన వినియోగదారులకు నమ్మకమైన సరుకు రవాణా సేవలను అందించడంలో సహాయం చేస్తుంది.

ఆర్పీఎఫ్ 2023 నవంబర్ నెలలో వివిధ ఆపరేషన్స్ చేపట్టి గొప్ప విజయాలను నమోదు చేసుకుంది.

ఆపరేషన్ " నన్నే ఫరిస్తే" – తప్పిపోయిన పిల్లలను కాపాడడం: మిషన్ "నన్నే ఫరిస్తే" కింద, ఆర్పీఎఫ్ 520 కంటే ఎక్కువ మంది పిల్లలను తిరిగి వారి కుటుంబాలతో కలపడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పిల్లలు వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి వేరు చేయబడ్డారు మరియు వారు సురక్షితంగా తిరిగి రావడానికి ఆర్పీఎఫ్ అవిశ్రాంతంగా పనిచేసింది.

మానవ అక్రమ రవాణా నిరోధక ప్రయత్నాలు (ఆపరేషన్ ఏఏహెచ్చి): భారతీయ రైల్వేల్లోని వివిధ పోస్టుల్లోని ఆర్పీఎఫ్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు (ఏహెచ్టియులు) మానవ అక్రమ రవాణాదారుల దుష్ట ప్రణాళికలను అడ్డుకోవడానికి అవిశ్రాంతంగా పనిచేశాయి. నవంబర్ 2023లో, 35 మంది వ్యక్తులను ట్రాఫికర్ల బారి నుండి ఆర్పీఎఫ్ రక్షించింది.

ఆపరేషన్ "జీవన్ రక్ష" – ప్రాణాలను కాపాడటం: నవంబర్ 2023లో ఆపరేషన్ 'జీవన్ రక్ష' కింద ప్లాట్‌ఫారమ్‌లు, రైల్వే ట్రాక్‌ల వద్ద కదులుతున్న రైళ్లను డీబోర్డ్ చేస్తున్నప్పుడు లేదా ఎక్కేటప్పుడు ప్రమాదవశాత్తు పడిపోయిన 224 మంది ప్రయాణికుల ప్రాణాలను ఆర్‌పిఎఫ్ అప్రమత్తత, వేగవంతమైన చర్య రక్షించింది. .

మహిళా ప్రయాణీకులకు సాధికారత – "మేరీ సహేలి" చొరవ: ఆర్పీఎఫ్ మహిళా ప్రయాణీకుల భద్రతను తీవ్రంగా పరిగణిస్తూ "మేరీ సహేలి" చొరవను ప్రారంభించింది. నవంబర్ 2023లో, 229 "మేరీ సహేలి" బృందాలు 13,552 రైళ్లకు హాజరయ్యారు.

410,259 మంది మహిళా ప్రయాణీకులకు భద్రతా హామీని అందించారు. మహిళలకు కేటాయించిన కోచ్‌లలో 4618 మంది వ్యక్తులపై ఆర్పీఎఫ్ చర్యలు తీసుకుంది.

టౌట్స్‌పై క్రాకింగ్ డౌన్ (ఆపరేషన్ "ఉప్లబ్ద్"): టౌట్‌లకు వ్యతిరేకంగా పోరాటంలో, ఆర్పీఎఫ్ నవంబర్ 2023లో 392 మంది వ్యక్తులను అరెస్టు చేసింది, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంది. అదనంగా రూ. 42.28 లక్షలు విలువైన ఫ్యూచర్ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. .

ఆపరేషన్ "నార్కోస్" – మాదకద్రవ్యాల నేరాలను ఎదుర్కోవడం: ప్రశంసనీయమైన ప్రయత్నంలో, ఆర్పీఎఫ్ 91 మంది వ్యక్తులను అరెస్టు చేసింది. నవంబర్ 2023లో రూ. 3.69 కోట్లు విలువ చేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఈ నేరస్థులను సాధికారత కలిగిన ఏజెన్సీలకు అప్పగించారు.

ప్రయాణీకుల ఆందోళనలకు సత్వర స్పందన: రైల్ మదద్ పోర్టల్, హెల్ప్‌లైన్ (నెం. 139 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ నెం. 112తో అనుసంధానించబడింది) ద్వారా భద్రతకు సంబంధించిన ప్రయాణీకుల ఫిర్యాదులను ఆర్పీఎఫ్ వెంటనే పరిష్కరించింది.

నవంబర్ 2023లో 21,800 ఫిర్యాదులు అందాయి, వాటిని పరిష్కరించడానికి అవసరమైన చర్యలను ఆర్పీఎఫ్ తీసుకుంది.

ఆపరేషన్ "యాత్రి సురక్ష" – ప్రయాణీకులను రక్షించడం: రైల్వే ప్రయాణీకులపై నేరాలను నిరోధించడంలో, గుర్తించడంలో పోలీసుల ప్రయత్నాలకు ఆర్పీఎఫ్ అనుబంధంగా ఉంటుంది. నవంబర్ 2023లో, ప్రయాణీకులపై నేరాలకు పాల్పడిన 229 మంది నేరస్థులను ఆర్పీఎఫ్ అరెస్టు చేసి, సంబంధిత జిఆర్పి/పోలీసులకు పంపిణీ చేసింది.

"ఆపరేషన్ సంరక్ష" ద్వారా భద్రతను నిర్ధారించడం: ప్రయాణీకుల భద్రతను నిర్వహించడానికి మరియు రైల్వే సేవలను రక్షించడానికి ఒక దృఢమైన ప్రయత్నంలో, ఆర్పీఎఫ్ నవంబర్ 2023లో నడుస్తున్న రైళ్లపై రాళ్ల దాడికి పాల్పడిన 28 మంది వ్యక్తులను అరెస్టు చేసింది.

అవసరమైన వారికి సహాయం చేయడం (ఆపరేషన్ సేవ): మానవతా దృక్పథంతో, నవంబర్ 2023లో రైలు ప్రయాణాల్లో 191 మంది వృద్ధులు, అనారోగ్యంతో లేదా గాయపడిన ప్రయాణికులకు ఆర్పీఎఫ్ సహాయం అందించింది.

అక్రమ వస్తువుల రవాణాను అరికట్టడం (ఆపరేషన్ సటార్క్): "ఆపరేషన్ సటార్క్" కింద, ఖీఖఈ ఆర్పీఎఫ్‌అక్రమ పొగాకు ఉత్పత్తులను, రూ. 10,54,630 విలువైన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంది. 67 మందిని పట్టుకున్నారు. ఈ వ్యక్తులను సంబంధిత లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు అప్పగించారు.

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

–ప్రభుత్వానికి మున్నూరు కాపు సంఘ నాయకుల వినతి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి మున్నూరు కాపు సంఘ నాయకుల విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం అభ్యర్థి మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల మున్నూరు కాపు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల 47,824 మంది మున్నూరు కాపు బిడ్డలు ఉన్నారని, అందులో వేములవాడ నుండి గెలుపొందిన ఏకైక నాయకుడు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చి రేవంత్ రెడ్డి గౌరవించాలని కోరారు. మున్నూరు ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఉప్పుల దేవరాజు, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, సభ్యులు నామాల శేఖర్, జాయారపు శ్రీధర్ ఉన్నారు.

హైదరాబాదులో నేషనల్ ఫార్మసీ వీక్ కాంక్లేవ్‌లో తెలివైన మరియు అనుభవజ్ఞులైన నిపుణులు

హైదరాబాద్, డిసెంబర్ 8: "నేషనల్ ఫార్మసీ వీక్ కాంక్లేవ్" ను నిర్వహించింది. ఈ సమావేశములో భారతదేశపు వైద్య పరిశ్రమ సంబంధిత వేదుకలు మరియు ఫార్మాస్యూటిక పరిశ్రమ యొక్క భవిష్యత్తును ఊహిస్తూ ప్యానెల్ చర్చలు జరిగాయి. ఈ ప్రత్యేక ఫోరం ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, విద్యాసంస్థలు మరియు విద్యార్థుల నుండి నాయకులను ఒకచోట చేర్చి, అర్థవంతమైన చర్చలు, లోతైన అంతర్దృష్టులు మరియు ఫార్మసీ మరియు ఆరోగ్యసంరక్షణ సాంకేతికత కొరకు కోర్స్ ను రూపొందించడం వంటి వాటిల్లో పాల్గొనడం లక్ష్యంగా ఏర్పాటుచేయబడింది. ఈ వేడుకలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నుండి, శ్రీ. చంద్రశేఖర్ కంది, అసోసియేట్ ప్రెసిడెంట్, ఆర్‌డి ఫార్ములేషన్స్, అరబిందో ఫార్మా లి; శ్రీ. కృష్ణ భావనాసి, వైస్ ప్రెసిడెంట్ హెడ్, ఫార్ములేషన్ ఆర్‌డి, నాట్కో ఫార్మా; శ్రీ. ప్రతీక్ దాని, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, డా. రెడ్డీస్ లాబొరేటరీస్; శ్రీ. పంకజ్ కుమార్ గర్గ్, కమర్షియల్ హెడ్-ఆప్టిమస్, డా రెడ్డీస్ లాబొరేటరీస్; శ్రీ. వివేకానందా మిశ్రా, వైస్ ప్రెసిడెంట్, స్ట్రాటజిక్ అలియన్సెస్ ఆఫ్ ఐహెచ్?డబ్ల్యూ కౌన్సిల్ మరియు శ్రీ. మనీష్ మిశ్రా, సీనియర్ డైరెక్టర్, ఎంఆర్?ఎన్?ఏ స్ట్రాటజీ లీడ్, ఫైజర్ వంటి ప్రముఖులు మరియు ఆతిథ్య సంస్థ నుండి డా. సిద్ధార్థ్ ఘోష్, డైరెక్టర్, ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ మరియు డా. అశ్విని దేశ్‌పాండే, అసోసియేట్ డీన్, ఎన్ఎంఐఎంఎస్ హైదరాబాద్ చాలామంది హాజరు అయ్యారు. ఈ వేడుక ఎస్‌పిటీఎం విద్యార్థుల ఫర్ఫార్మెన్స్ ఆర్ట్స్ క్లబ్ వారిచే మంత్రముగ్ధులను చేసే సంగీత విభావరితో ప్రారంభం అయ్యింది.

యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యం- ఆంధ్రప్రదేశ్ పయనీర్స్ యూనిక్ ఇండస్ట్రీ, అకాడెమియా అలయన్స్

హైదరాబాద్, డిసెంబర్ 8:యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పయనీర్స్ యూనిక్ ఇండస్ట్రీ - అకాడెమియా అలయన్స్ తో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు ఉన్నాయన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) నైపుణ్యాభివృద్ధి, శిక్షణా సంస్థలను పున ర్నిర్వచించటానికి సిద్ధమవుతో ందన్నారు. అధిక నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని రూపొందిం చడంలో ఏపీఎస్ఎస్డీసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కియా మోటార్స్, ఎల్‌డటీ, జేఎంబ్లు, శామసాంగ్, అల్ట్రాటెక్, షిండయర్ ఎలక్ట్రిక్, హ్యుండయ్ స్టీల్, జాన్సన్ లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్స్ వంటి ప్రధాన పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉంటుందన్నారు. ఇవన్నీ నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. యువత స్వాభావిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంలో నైపుణ్యాభివృద్ధి మూలస్తంభం అన్నారు. మా కార్మికుల నైపుణ్యాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా కెరీర్‌లను రూపొందించడం మాత్రమే కాకుండా సంపన్నమైన ఆంధ్రప్రదేశ్‌కు పునాది నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ద్వారా రాష్ట్రం పురోగతి, శ్రేయస్సును ప్రోత్సహిస్తూ ఈ రంగంలో మారుతున్న డిమాండ్‌లకు సరిపోయే శ్రామిక శక్తిని ఉత్పత్తి చేయగలుగుతామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతిక పురోగతికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను ఆధునీకరించడంలో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు. ప్రఖ్యాత పరిశ్రమలతో ఈ సహకార ప్రయత్నం ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, నైపుణ్య కళాశాలలు, ఎన్ఏసీ కేంద్రాల అంతర్గత మౌలిక సదుపాయాలు, మానవ వనరులను మెరుగుపంచడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. 227 ప్రభుత్వ సంస్థలను ఆధునీకరించడం, పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సు కంటెంట్‌ను మెరుగుపరచడం, డిమాండ్‌కు తగ్గ కోర్సులను రూపొందించడం, ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టీవోటీ) కోసం పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని పెంచడం వంటివి కీలక లక్ష్యాలు అన్నారు. ఇది సంస్థలను "పరిశ్ర మ-కమ్-శిక్షణ కేంద్రాలు"గా రీబ్రాం డింగ్ చేస్తూ శ్రామికశక్తిని అభివృద్ధి చేయడానికి విద్యా పర్యావరణ వ్యవస్థలో కంపెనీలను అనుసంధా నిస్తుందన్నారు. స్కిల్ గ్యాప్ అనాలిసిస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెటప్, కరికులం డెవలప్‌మెంట్, ఇండస్ట్రీ పార్టనర్‌షిప్‌లు వంటి కీలక భాగాలలో ఉన్నాయ న్నారు. 188 సంస్థలు, 203 పరిశ్ర మల టై-అప్‌లు, 144 పరిశ్రమలతో ఎంవోయూలను ఆధునీకరించడంతో ఒకటో దశలో పురోగతి అన్నారు.

అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తా : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 8: